# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 16-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:96 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## వాళ్లిద్దరినీ వెనక్కినెట్టి...

ప్రపంచ కుబేరుల జాబితాలో అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి. ఒరాకిల్ కార్పొరేషన్ సహ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ లారీ ఎలిసన్ ఇప్పుడు ప్రపంచంలోనే రెండవ అత్యంత సంపన్న వ్యక్తిగా అవతరించారు. ఈ క్రమంలో ఆయన మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌లను వెనక్కి నెట్టడం విశేషం.ఒరాకిల్ కంపెనీ ఇటీవల ప్రకటించిన బలమైన ఆర్థిక ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేర్ల ధర భారీగా పెరిగింది

## ఇదొక ఫ్యామిలీ ముఠా...

దేశ రాజధాని ఢిల్లీలో విలాసవంతమైన ప్రాంతాల్లో ఖరీదైన ఎస్‌యూవీ కార్లను లక్ష్యంగా చేసుకుని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఓ కుటుంబ ముఠా గుట్టురట్టయింది. కేవలం పది నెలల వ్యవధిలోనే సుమారు 20 నుంచి 25 కార్లను అపహరించిన ఈ ముఠాలోని ముగ్గురు సభ్యులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల్లో 56 ఏళ్ల వ్యక్తి, అతని కుమారుడు, అల్లుడు ఉండటం గమనార్హం.

## ప్రభుత్వం ఇచ్చే అవార్డులను తప్పకుండా
# తీసుకోవాలి



2

- తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్' సక్సెస్‌పై దిల్ రాజు ఆనందం
- ప్రభుత్వ సినిమా వేడుకలకు సినీ ప్రముఖులు తప్పక హాజరుకావాలని విజ్ఞప్తి
- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు దిల్ రాజు ప్రత్యేక కృతజ్ఞతలు

## గోదావరిలో నీటమునిగి
# ఐదుగురు మృతి



2

- పుణ్యస్నానానికి వెళ్లి ఐదుగురు యువకులు గోదావరిలో మునిగి మృతి
- మృతులంతా హైదరాబాద్ చింతల్‌కు చెందిన ఒకే కుటుంబ సభ్యులు
- నీటి లోతుపై అవగాహన లేకపోవడమే ప్రమాదానికి కారణం

## 'తల్లికి వందనం'
# సూపర్ సక్సెస్



2

- తల్లుల ఆనందం చూసి జగన్‌కు కడుపుమంట పెరిగిందంటూ ఎద్దేవా
- జగన్ తన పత్రికలో ఫేక్ ప్రచారం చేస్తున్నారని ఆరోపణ

## బంగాళాఖాతంలో
# ఉపరితల ఆవర్తనం

- నిన్న కోస్తా, రాయలసీమలో పలు చోట్ల వర్షాలు
- నేడు కోస్తాలో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ
- మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరికలు



2



2

## రాష్ట్ర ప్రగతిలో చిత్రసీమ
# భాగస్వామ్యం కావాలి

### సినీ పరిశ్రమకు అండగా ఉంటాం..

- నంది అవార్డుల స్థానంలో 'గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్'
- విజన్-2047 డాక్యుమెంట్‌లో సినీరంగానికి ప్రత్యేక అధ్యాయం
- హాలీవుడ్ స్థాయి సినిమాలు ఇక్కడే నిర్మించాలన్న రేవంత్‌రెడ్డి
- గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌ను ప్రోత్సహించాలని సూచన

హైదరాబాద్,జూన్15,(నిజం చెపుతాం) తెలంగాణ ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో కఠినంగా వ్యవహరించినప్పటికీ రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి, ప్రోత్సాహానికి పూర్తి అండగా నిలుస్తుందని, అందరికీ సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్-2024 ప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సినీ పరిశ్రమకు సంబంధించి పలు కీలక అంశాలపై ప్రసంగించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కళాకారులను ప్రోత్సహించేందుకు 1964లో నంది అవార్డులు ప్రారంభమయ్యాయని, తొలి నంది అవార్డును అక్కినేని నాగేశ్వరరావు అందుకున్నారని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు.

## ఎస్బీఐ హోమ్ లోన్ వడ్డీ
# రేట్లు తగ్గింపు

- నేటి నుంచే హోమ్ లోన్ వడ్డీ రేటు తగ్గింపు
- కొత్తగా హోమ్ లోన్ తీసుకునే వారితో పాటు ఇప్పటికే రుణాలు తీసుకున్న వారికి కూడా ఈ వెసులుబాటు
- ఆర్బీఐ ఇటీవల ప్రకటించిన రెపో రేటు తగ్గింపును అనుసరిస్తూ ఈ కీలక నిర్ణయం తీసుకున్న ఎస్బీఐ




న్యూఢిల్లీ,జూన్15,(నిజం చెపుతాం) ఇల్లు లేదా అపార్ట్‌మెంట్ కొనుగోలు చేయాలనుకునే వారికి, సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకోవాలనుకునే వారికి ఎస్‌బీఐ శుభవార్త తెలిపింది. గృహ రుణాలపై వడ్డీ రేటును తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం నేటి నుంచే అమల్లోకి వస్తుందని ఎస్‌బీఐ ప్రకటించింది.ఎస్‌బీఐ గృహ రుణాలపై వడ్డీ రేటును 0.50 శాతం తగ్గించింది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఇటీవల ప్రకటించిన రెపో రేటు తగ్గింపునకు అనుగుణంగా ఎస్‌బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. దీనివల్ల కొత్తగా గృహ రుణం తీసుకునే వారికే కాకుండా, ఇప్పటికే రుణం తీసుకున్న వారి నెలవారీ చెల్లింపుల భారం కూడా కొంతమేర తగ్గనుంది.ఇదివరకే బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, యూకో బ్యాంక్ లు గృహ రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించాయి.

## పోలవరం ప్రాజెక్టు పనులు పరిశీలించిన
# కేంద్ర అధికారులు

- డయాఫ్రంవాల్, బట్రస్ డ్యాం నిర్మాణాలను పరిశీలించిన కేంద్ర జల సంఘం బృందం
- కేంద్ర జలసంఘం బృందానికి సంబంధిత వివరాలు తెలియజేసిన ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు
- గోదావరి వరద వచ్చినా డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులకు ప్రతిబంధకం ఎదురుకాకుండా చర్యలు తీసుకున్నామన్న ఇంజనీరింగ్ అధికారులు



అమరావతి,జూన్15,(నిజం చెపుతాం) పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్, బట్రస్ డ్యాంల నిర్మాణాలను కేంద్ర జల సంఘం బృందం నిన్న పరిశీలించింది. కేంద్ర జల సంఘం సభ్యుడు యోగేశ్ పైథాంకర్, చీఫ్ ఇంజనీర్ హెచ్.ఎస్. సెనెగర్, ప్రాజెక్టు అథారిటీ చీఫ్ ఇంజనీర్ రమేశ్ కుమార్ బృందం తొలుత ప్రాజెక్టు కార్యాలయానికి చేరుకుని ప్రాజెక్టు నమూనాను పరిశీలించింది. అనంతరం ప్రాజెక్టు నిర్మాణంలో సీపేజీ నివారణ కోసం నిర్మిస్తున్న బట్రస్ డ్యాం, డయాఫ్రం వాల్, గ్యాప్-1 నిర్మాణ పనులను, ఎగువ, దిగువ కాపర్ డ్యాంలు, స్పిల్ వే ప్రాంతాలను, కాంక్రీట్ మిక్సింగ్ ల్యాబ్ లను పరిశీలించింది.కేంద్ర జల సంఘం బృందానికి సీఈ కె. నరసింహమూర్తి, ఎస్ఈ రామచంద్రారెడ్డి, ఈఈలు బాలకృష్ణ, శ్రీనివాస్ సంబంధిత వివరాలను తెలిపారు. ఈ బృందం పలు విషయాలను సూక్ష్మ స్థాయిలో పరిశీలన చేసి, పనులు జరుగుతున్న తీరు, తదితర విషయాలను అడిగి తెలుసుకుంది. ప్రస్తుతానికి నిర్మాణానికి ఆటంకం లేదని, భవిష్యత్తులో వరద వస్తే ఎలా అని సి.డబ్ల్యు.సి. బృందం సందేహం వ్యక్తం చేయగా, వరద వచ్చినా డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులకు ఎలాంటి ప్రతిబంధకం ఎదురు కాకుండా ఉండేలా 19 మీటర్ల ఎత్తులో వరదను తట్టుకునేలా చర్యలు తీసుకున్నామని, ఇది 20 నుంచి 22 మీటర్లకు చేరుకున్నా పనులు సాఫీగా సాగేలా చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించారు. జులై నుంచి గోదావరి వరద ప్రవాహం పెరిగినా అక్టోబర్ చివరి నాటికి తగ్గిపోతుందని ఇంజనీర్లు వివరించారు.

## టెహ్రాన్‌లో నివాస భవనంపై
# ఇజ్రాయెల్ దాడి..

- ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య తీవ్రరూపం దాల్చిన దాడులు
- ప్రతీకారంగా ఇజ్రాయెల్ లక్ష్యాలపై ఇరాన్ 200 క్షిపణుల వర్షం
- అమెరికాతో అణు చర్చలను నిలిపివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటన
- ఇజ్రాయెల్ చర్యలు ప్రాంతీయ యుద్ధానికి దారితీస్తాయని టర్కీ



2

## కేదార్‌నాథ్ వెళుతూ కుప్పకూలిన
# హెలికాప్టర్..

- డెహ్రాడూన్ నుంచి బయలుదేరిన కొద్దిసేపటికే ఘటన
- త్రిజుగీనారాయణ్, గౌరీకుండ్ మధ్య కూలినట్లు నిర్ధారణ
- హెలికాప్టర్‌లో ఆరుగురు ప్రయాణిస్తున్నట్లు సమాచారం



2

## సైప్రస్ చేరుకున్న
# ప్రధాని మోదీ..

- ప్రధాని మోదీ మూడు దేశాల పర్యటన ప్రారంభం
- తొలి విడతగా సైప్రస్‌కు చేరుకున్న భారత ప్రధాని
- విమానాశ్రయంలో మోదీకి ఆత్మీయ స్వాగతం పలికిన సైప్రస్ అధ్యక్షుడు



2

## బాసరలో విషాద ఘటన... గోదావరిలో నీటమునిగి ఐదుగురు మృతి

తెలంగాణలోని నిర్మల్ జిల్లాలో ఆదివారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన బాసరలో గోదావరి నదిలో పుణ్యస్నానానికి వెళ్లిన ఐదుగురు యువకులు నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో బాసరలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతులంతా హైదరాబాద్‌లోని చింతల్ ప్రాంతానికి చెందిన ఒకే కుటుంబ సభ్యులు కావడం గమనార్హం.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రాజస్థాన్‌కు చెందిన ఒక కుటుంబం హైదరాబాద్‌లో స్థిరపడింది. ఈ కుటుంబంలోని మొత్తం 18 మంది సభ్యులు ఆదివారం బాసరలోని సరస్వతీ అమ్మవారి దర్శనం కోసం, అలాగే గోదావరి నదిలో పుణ్యస్నానం ఆచరించేందుకు వచ్చారు. ఆలయ దర్శనానికి ముందు, సంప్రదాయం ప్రకారం నదిలో స్నానం చేసేందుకు వెళ్లారు. ఈ క్రమంలో ఐదుగురు యువకులు నదిలోకి దిగి, నీటి ప్రవాహంలో లోపలికి వెళ్లారు. నీటి లోతుపై సరైన అంచనా లేకపోవడంతో వారు ఒక్కసారిగా మునిగిపోవడం ప్రారంభించారు.నది ఒడ్డున ఉన్న కుటుంబ సభ్యులు ఇది గమనించి కేకలు వేశారు. స్థానికులు వెంటనే స్పందించి వారిని కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు, నిపుణులైన ఈతగాళ్ల సహాయంతో నదిలో గాలింపు చర్యలు చేపట్టి ఐదుగురి మృతదేహాలను వెలికితీశారు. ఇటీవల ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా గోదావరి నదిలో నీటి ప్రవాహం పెరిగిందని అధికారులు తెలిపారుమృతులను రాకేశ్, వినోద్, మదన్, రుతిక్, భరత్‌లుగా గుర్తించారు. వీరంతా 20 ఏళ్ల లోపు వయస్సు వారే కావడం మరింత ఆవేదనకు గురిచేస్తోంది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.


## జగన్ గారూ కడుపు మంటగా ఉ న్నట్టుంది.. రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను: నారా లోకేశ్

తల్లికి వందనం' పథకం అద్భుత విజయం సాధించిందని, ఇది చూసి మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గారికి కడుపుమంట మూడు రెట్లు పెరిగిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అందుకే, ఈ పథకం అమలు తీరుపై జగన్ రెడ్డి తన పత్రిక ద్వారా మరోసారి అసత్య ప్రచారానికి తెరలేపారని ఆరోపించారు"తల్లికి వందనం సూపర్ సక్సెస్! తల్లుల కళ్లలో ఆనందం చూసజగన్ రెడ్డి గారి కడుపు మంట మూడింతలు పెరిగింది. మరోసారి తన విష పత్రికలో ఫేక్ ప్రచారానికి తెరలేపారు. ఆరుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న తల్లులు, లేదా అనాథ శరణాలయాల్లో ఉంటున్న పిల్లలకు ఇంకా డబ్బులు జమ చేయలేదు. గ్రామ సచివాలయం, లేదా వార్డు సచివాలయం సిబ్బంది ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిన తరువాత మాత్రమే వారికి నిధులు విడుదల అవుతాయి. దొంగ లెక్కలు, డబ్బులు కొట్టేయడం మీ బ్రాండ్ జగన్ రెడ్డి గారు. మీ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలే అందరూ చేస్తారు అనుకుంటే ఎలా? మాది ప్రజా ప్రభుత్వం తప్పు చెయ్యం... చెయ్యనివ్వం. జగన్ రెడ్డి గారూ కడుపు మంటగా ఉ న్నట్టుంది... రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను వాడండి... కాస్త తగ్గద్ది" అంటూ ఎద్దేవా చేశారు.

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం .. నేడు రాష్ట్రంలో పలు చోట్ల వర్షాలు

ఉత్తరాంధ్రకు ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. బంగ్లాదేశ్ నుంచి ఉత్తర బంగాళాఖాతం మీదుగా దక్షిణ ఒడిశా వరకూ, మరట్వాడ నుంచి తెలంగాణ మీదుగా కోస్తాంధ్ర వరకు వేర్వేరు ఉపరితల ద్రోణులు విస్తరించాయని, వీటి ప్రభావంతో శనివారం కోస్తా, రాయలసీమల్లో పలు చోట్ల వర్షాలు కురిశాయని విశాఖపట్నం వాతావరణ కేంద్రం తెలిపింది.రాబోయే 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో పలు చోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. కోస్తాలో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రస్తుతం కోస్తా తీరం వెంబడి బలమైన గాలులు వీస్తున్నందున మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించింది.

## పేకాట స్థావరంపై దాడి 10 మంది పట్టివేత



 గరిడేపల్లి జూన్ 15 (నిజం చెపుతాం)  గరిడేపల్లి మండలం కట్ట వారి గూడెం లో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేయడం జరిగింది. ఆదివారం రోజు జరిగిన ఈ దాడిలో పది మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి నుండి 4250 నగదు 7 సెల్ ఫోన్ లు 7 బైక్ లను స్వాధీనపర్చుకొని కేసు నమోదు చేసిన గరిడేపల్లి ఎస్ ఐ చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం కట్టవారిగూడెం గ్రామానికి చెందిన పట్టేటి శ్రీకాంత్, రాయిరాల కొండలు, గోపీచంద్, పూసపాటి వినయ్, గాంధీ భాస్కర్, లేత సురేష్, పఠాన్ సైదా, రాయిరాల గోపి, గండమళ్ళ వెంకన్న, మీసాల శివాజీ, దార రాజు, పఠాన్ మహబూబ్ అలీ లు పేకాట ఆడుచుండగా పట్టుబడి చేయగా, ముగ్గురు వ్యక్తులు పారిపోగా మిగతా వ్యక్తులను పట్టుబడి చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ప్రభుత్వం ఇచ్చే అవార్డులను తప్పకుండా తీసుకోవాలి

ప్రభుత్వాలు నిర్వహించే సినిమా అవార్డుల కార్యక్రమాలకు చిత్ర పరిశ్రమ ప్రముఖులు తప్పనిసరిగా హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ (ఎఫ్‌డీసీ) ఛైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు సూచించారు. శనివారం అట్టహాసంగా జరిగిన 'తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్' ప్రదానోత్సవం విజయవంతమైన నేపథ్యంలో, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసేందుకు ఆయన ఆదివారం హైదరాబాద్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిత్ర పరిశ్రమ ప్రభుత్వంతో కలిసి ప్రయాణించాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు."త్వరలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అవార్డులు ప్రకటించనుంది. ప్రభుత్వం నుంచి పురస్కారాలు అందుతున్నాయంటే, వాటిని ఎంతో గౌరవంగా స్వీకరించాలి. ఎక్కడ ఉన్నా, షూటింగ్‌లతో ఎంత బిజీగా ఉన్నా సరే, ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరుకావాలి. ప్రభుత్వంతో కలిసి ప్రయాణించాల్సిన బాధ్యత సినిమా వాళ్లందరిపైనా ఉంది. ఇకపై ప్రభుత్వం తరఫున అవార్డుల వేడుక ప్రకటన వచ్చినప్పుడు, దయచేసి మీ డైరీలలో ఆ తేదీని నోట్ చేసుకోండి. మీకు వచ్చిన అవార్డును తప్పకుండా స్వీకరించండి. ఇది చిత్ర పరిశ్రమకు నా వ్యక్తిగత విజ్ఞప్తి. అందరూ అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను" అని దిల్ రాజు అన్నారు.'తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్' వేడుక ఎంతో ఘనంగా జరిగిందని, ఇందుకు ఆనందంగా ఉందని దిల్ రాజు అన్నారు. "ఈ కార్యక్రమ విజయం కోసం గత ఆరు నెలలుగా శ్రమించాం. మొదట 2024 చిత్రాలకే పురస్కారాలు ఇవ్వాలని అనుకున్నప్పటికీ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి అవార్డులు ఇస్తే బాగుంటుందని పలువురు సూచించడంతో ఆ దిశగా కమిటీని ఏర్పాటు చేశాం. 2014 నుంచి 2023 వరకు ప్రతి ఏటా మూడు ఉత్తమ చిత్రాలను ఎంపిక చేయడం సవాలుతో కూడుకున్న పని," అని ఆయన వివరించారు.అవార్డుల ప్రదానోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంట సమయం కేటాయించినప్పటికీ, కార్యక్రమ ప్రణాళిక నాలుగున్నర గంటలు ఉండటంతో, తాను వ్యక్తిగతంగా ముఖ్యమంత్రిని కలిసి, కార్యక్రమం పూర్తయ్యే వరకు ఉండాలని కోరినట్లు దిల్ రాజు తెలిపారు. "'ఎంతసేపు ఉండాలి?' అని సీఎం అడిగారు. 'పూర్తయ్యే వరకు ఉంటే చాలా సంతోషం సార్' అని చెప్పాను. ఆయన దాదాపు 2 గంటల 15 నిమిషాల పాటు ఉండి, విజేతలకు అవార్డులు అందజేశారు. ఇది అందరికీ ఎంతో ఆనందాన్నిచ్చింది" అని దిల్ రాజు పేర్కొన్నారు. ఈ పురస్కారాల వేడుకకు మార్గనిర్దేశం చేసిన ఉ ప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# సినీ పరిశ్రమకు అండగా ఉంటాం.. కొన్ని నిర్ణయాలు కఠినంగా ఉన్నా ప్రోత్సాహం ఆగదు

గద్దర్ పేరుతో సినీ పురస్కారాలుఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కళాకారులను ప్రోత్సహించేందుకు 1964లో నంది అవార్డులు ప్రారంభమయ్యాయని, తొలి నంది అవార్డును అక్కినేని నాగేశ్వరరావు అందుకున్నారని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. అప్పటి ప్రభుత్వాలు గొప్ప కళాకారులకు సముచిత గౌరవం ఇచ్చాయని అన్నారు. వివిధ కారణాల వల్ల 14 ఏళ్ల క్రితం ఆగిపోయిన ఈ పురస్కారాల ప్రదానాన్ని తిరిగి ప్రారంభించాలన్న ఉద్దేశంతో దివంగత ప్రజా గాయకుడు గద్దర్ స్మారకార్థం 'తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్' పేరుతో ప్రభుత్వం ముందుకు వచ్చిందని సీఎం వివరించారు. ఈ ఆలోచనను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చిన నిర్మాత దిల్ రాజును ఆయన అభినందించారు.తెలుగు సినిమా ప్రస్థానంపై ప్రశంసలగతంలో భారతీయ సినిమా అంటే బాలీవుడ్ అని, తెలుగు సినిమా అంటే చెన్నై కేంద్రంగా ఉందని అనేవారని, కానీ ఇప్పుడు తెలుగు సినిమా భారతీయ చిత్ర పరిశ్రమకు చిరునామాగా మారిందని, హైదరాబాద్ దానికి వేదికైందని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఈ ఘనత సాధించిన సినీ ప్రముఖులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభినందనలు తెలిపారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ వంటి మొదటి తరం నుంచి నేటి నాలుగో తరం నటీనటుల వరకు తెలుగు సినిమా ప్రస్థానాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. పవన్ కల్యాణ్, మహేశ్ బాబు, అల్లు అర్జున్ వంటి నటులు, అలాగే తన విద్యార్థి దశ నుంచి తెలిసిన బన్ని, వెంకట్, అశ్వనీదత్ కుమార్తెలు, నాగ్ అశ్విన్ వంటి వారు నేడు గొప్ప నటులు, దర్శకులు, నిర్మాతలుగా రాణించడం సంతోషంగా ఉందని వ్యక్తిగత అనుబంధాన్ని పంచుకున్నారు.విజన్-2047.. సినీ పరిశ్రమ"తెలంగాణ రైజింగ్- 2047" నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే నాటికి తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యంలో సినీ పరిశ్రమ కూడా కీలక పాత్ర పోషించాలని సీఎం అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సినిమాలు తీస్తున్న రాజమౌళి వంటి దర్శకులు హాలీవుడ్‌ను తెలంగాణ గడ్డపైకి ఎందుకు తీసుకురాలేరని ప్రశ్నించారు. అందుకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉ ందని, "విజన్-2047" డాక్యుమెంట్‌లో సినీ పరిశ్రమకు ప్రత్యేక అధ్యాయం కేటాయిస్తామని, దానిని రాయాల్సిన బాధ్యత సినీ ప్రముఖులదేనని స్పష్టం చేశారు. తాను మరో 22 ఏళ్ల పాటు క్రియాశీలక రాజకీయాల్లో ఉంటూ, ఏ హోదాలో ఉన్నా సినీ పరిశ్రమకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.అభివృద్ధిలో భాగస్వాములు కావాలిగద్దర్ ఒక చైతన్యం, విప్లవం, వేగు చుక్క అని, ఆయన స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. అందెశ్రీ అందించిన "జయ జయహే తెలంగాణ", గద్దర్ అందించిన "జై బోలో తెలంగాణ" నినాదాలే ఉద్యమానికి ఊపిరి పోశాయని గుర్తు చేసుకున్నారు. అదే స్ఫూర్తితో ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు. గద్దర్ అవార్డులు అందుకున్న వారిని అభినందిస్తూ తెలంగాణ అభివృద్ధిలో సినీ పరిశ్రమ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గతంలో ఏమైనా విబేధాలున్నా, వాటన్నింటినీ పక్కనపెట్టి అభివృద్ధి పథంలో కలిసి నడవాలని సూచించారు. "కళ్లతో చూసేది కళ.. కళ్లతో అభినయించేది కళ.. కళ్లు మూసుకుని కనేది కల.. కళ్లు మూసుకున్న వాళ్లని చైతన్య పరిచేది కళ" అంటూ బాలకృష్ణ చెప్పిన మాటలను ఉటంకిస్తూ, ఈ కళా చైతన్యమే తెలంగాణ అభివృద్ధికి స్ఫూర్తి కావాలన్నారు.

# టెహ్రాన్‌లో నివాస భవనంపై ఇజ్రాయెల్ దాడి.. 29 మంది చిన్నారులు సహా 60 మందికి పైగా మృతి

పశ్చిమాసియాలో ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ఆదివారం నాటికి మరింత తీవ్రరూపం దాల్చాయి. ఇరు దేశాలు శనివారం రాత్రి నుంచి ఆదివారం వరకు ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో ఈ ప్రాంతంలో యుద్ధం తప్పదేమోనన్న ఆందోళనలు పెరిగిపోయాయి. ఇజ్రాయెల్ చేపట్టిన 'ఆపరేషన్ రైజింగ్ లయన్'లో భాగంగా ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన, ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ క్షేత్రాన్ని లక్ష్యంగా చేసుకుని వైమానిక దాడులు జరిపింది. ఇరాన్ వ్యూహాత్మక ఆస్తులే లక్ష్యంగా ఇజ్రాయెల్ తన సైనిక చర్యలను విస్తృతం చేసింది.టెహ్రాన్‌లో ఒక నివాస భవనంపై ఇజ్రాయెల్ క్షిపణి దాడి చేయడంతో పెను విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 29 మంది చిన్నారులతో సహా కనీసం 60 మంది మరణించినట్టు ఇరాన్ అధికారులు వెల్లడించారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ప్రారంభమైన తొలి రెండు రోజుల్లో మొత్తం 78 మంది మరణించినట్టు సమాచారం. దాడుల తీవ్రతకు కుప్పకూలిన భవనాల ఫొటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి. అంతకుముందు, ఉత్తర ఇజ్రాయెల్‌లోని ఒక ఇంటి సమీపంలో జరిగిన దాడిలో ముగ్గురు మహిళలు మరణించగా, పది మంది గాయపడ్డారు.ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా ఇజ్రాయెల్‌పై టెహ్రాన్ పెద్ద ఎత్తున క్షిపణులు ప్రయోగించింది. ఇరాన్ క్షిపణులు ఇజ్రాయెల్ గగనతలంలోకి ప్రవేశించాయని, గెలీలీ ప్రాంతంలో నలుగురు మరణించారని ఇజ్రాయెల్ అత్యవసర సేవల అధికారులు తెలిపారు. ఇరాన్‌లో అణు కేంద్రాలు, సైనిక మౌలిక సదుపాయాలు, కీలక నాయకులే లక్ష్యంగా ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు భారీ వైమానిక దాడులకు ఆదేశించారు. నతాంజ్, ఇస్ఫహాన్‌తో సహా 150కి పైగా ప్రదేశాలపై దాడులు జరిగాయని, ఈ దాడుల్లో పలువురు ఉన్నత సైనిక కమాండర్లు, తొమ్మిది మంది అణు శాస్త్రవేత్తలు మరణించారని తెలిసింది.ఇప్పటివరకు వారు చవిచూసింది రాబోయే రోజుల్లో వారు ఎదుర్కోబోయే దానితో పోలిస్తే చాలా చిన్నదని" అని ఇరాన్‌ను నెతన్యాహు హెచ్చరించారు. ఇరాన్ సుమారు 200 బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లను నాలుగు విడతలుగా ఇజ్రాయెల్ లక్ష్యాలపై ప్రయోగించింది. అమెరికా రక్షణ వ్యవస్థల సహాయంతో చాలా వరకు అడ్డగించామని ఇజ్రాయెల్ పేర్కొన్నప్పటికీ, కనీసం ముగ్గురు మరణించగా, డజన్ల కొద్దీ గాయపడ్డారు. తమ క్షిపణులను అడ్డగించడంలో పాలుపంచుకున్న ఏ విదేశీ సైనిక స్థావరం అయినా తమ లక్ష్యం అవుతుందని ఇరాన్ హెచ్చరించింది.3

# కేదార్‌నాథ్ వెళుతూ కుప్పకూలిన హెలికాప్టర్.. ఆరుగురి గల్లంతు

ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ నుంచి పవిత్ర పుణ్యక్షేత్రమైన కేదార్‌నాథ్‌కు ప్రయాణికులతో వెళుతున్న హెలికాప్టర్ మార్గమధ్యంలోనే కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ఆరుగురు వ్యక్తుల ఆచూకీ గల్లంతైంది. వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.డెహ్రాడూన్ నుంచి కేదార్‌నాథ్‌కు బయలుదేరిన హెలికాప్టర్ త్రిజూగీనారాయణ్, గౌరీకుండ్ ప్రాంతాల మధ్య అదృశ్యమైంది. ఆ తర్వాత కొంత సేపటికే అది కూలిపోయినట్టు నిర్ధారణ అయిందని ఉత్తరాఖండ్ శాంతిభద్రతల అదనపు డైరెక్టర్ జనరల్ (ఏడీజీ) డాక్టర్ వి. మురుగేశన్ వెల్లడించారు. ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో ఆరుగురు వ్యక్తులు ఉన్నారని ఆయన ధ్రువీకరించారు.సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. ప్రతికూల వాతావరణం, భౌగోళిక పరిస్థితుల నడుమ ఈ ఆపరేషన్ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉ ంది.

# ప్రస్ చేరుకున్న ప్రధాని మోదీ.. ఎయిర్ పోర్టుకు వచ్చిన దేశాధ్యక్షుడు

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మూడు దేశాల పర్యటనలో భాగంగా ఆదివారం సైప్రస్‌కు చేరుకున్నారు. కెనడా, క్రొయేషియాలను కూడా సందర్శించనున్న ఈ పర్యటనకు సైప్రస్‌తో శ్రీకారం చుట్టారు. ఈ పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడం, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నారు.సైప్రస్‌లోని విమానాశ్రయంలో ప్రధానమంత్రి మోదీకి ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్, ఆర్థిక మంత్రి కాన్‌స్టాంటినోస్ కోంబోస్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ ఘన స్వాగతం ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక, గాఢమైన సంబంధాలకు అద్దం పడుతోంది. తన రాకకు సంబంధించిన చిత్రాలను ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు.ఈ సందర్భంగా సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ కూడా ఎక్స్ ద్వారా ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతూ, "ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సైప్రస్‌కు స్వాగతం! యూరోపియన్ యూనియన్ ఆగ్నేయ సరిహద్దు, మధ్యధరా సముద్ర ముఖద్వారం వద్ద ఇది ఒక చారిత్రాత్మక పర్యటన. అపరిమితమైన వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఇది ఒక నూతన అధ్యాయం. మనం కలిసికట్టుగా మరింత పురోగతి సాధించడానికి, పరివర్తన చెందడానికి, మరింత అభివృద్ధి చెందడానికి వాగ్దానం చేస్తున్నాం" అని పేర్కొన్నారు.సైప్రస్ అధ్యక్షుడి ఆత్మీయ ఆతిథ్యానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలుపుతూ, "సైప్రస్‌లో అడుగుపెట్టాను. విమానాశ్రయంలో నన్ను స్వాగతించినందుకు సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్‌కు నా ధన్యవాదాలు. ఈ పర్యటన భారత్-సైప్రస్ సంబంధాలకు, ముఖ్యంగా వాణిజ్యం, పెట్టుబడులు వంటి రంగాల్లో మరింత ఊపునిస్తుంది" అని తన సోషల్ మీడియాలో పేర్కొన్నారు

# రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి అర్థిక సహాయం

## - బి ఆర్ ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్.

డిండి జూన్15 నిజంచెపుతాం :డిండి మండలం ఖానాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించనున్న శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం నిర్మాణానికి తన వంతు సహాయంగా బి ఆర్ ఎస్ పార్టి దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ అర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి జయంత్. గ్రామ శాఖ అద్యక్షులు లోకసాని శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నరసింహా రెడ్డి మహమ్మద్ పాషా జైపాల్ తుమ్మల శ్రీనివాస్ రెడ్డి. తాటికొండ దాసు. బాలాజీ



నాయక్ వెంకట్ నారాయణ. సైదులు . శ్రీను. శేఖర్ చిత్రం మల్లయ్య... తదితరులు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ మైనార్టీ జిల్లా నాయకుని సన్మానించిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్

వలిగొండ జూన్ 15 (నిజం చెపుతాం)వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మైనార్టీ జిల్లా నాయకుడు మహమ్మద్ అబ్దుల్ రవుఫ్ ను ఆదివారం అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, బొడిగె సుదర్శన్ గౌడ్ శాలువాతో సన్మానించారు. అనంతరం అబ్దుల్ రవుఫ్ మాట్లాడుతూ పాత్రికేయులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా సమాజంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని జర్నలిస్టుల సేవలను కొనియాడారు.




# ఉచిత కంటి వైద్య శిబిరం...

వలిగొండ జూన్ 15 (నిజం చెపుతాం)మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో ఉషోదయ లేజర్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 85 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి అతి తక్కువ ఖర్చులకే అద్దాలు పంపిణీ చేస్తామని వారు తెలిపారు. ఆపరేషన్ అవసరమైన వారికి 25 వేల రూపాయల విలువ గల కంటి ఆపరేషన్లను 10 వేల రూపాయలకే చేస్తామని, గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమన్, డాక్టర్ సికిందర్, వైద్య సిబ్బంది రోమన్, రాణి, దివ్య తదితరులు పాల్గొన్నారు.



# బూరుగడ్డ దేవాలయంకౌలు పెంపుదల సమావేశం

హుజూర్ నగర్ జూన్ 15 నిజం చెపుతాం న్యూస్ శ్రీ ఆది వరహా లక్ష్మీనరసింహస్వామి వేణుగోపాల స్వామి దేవస్థానం బూరుగడ్డ వ్యవసాయ భూములు కౌలుకు చేయుచున్న కౌలు రైతులతో కౌలు పెంపుదల సమావేశము తేదీ 17 6 2025 మంగళవారం ఉదయం 11 గంటలకు నిర్వహించుటకు దేవస్థాన ధర్మకర్తల మండలి మరియు కార్యనిర్వహణాధికారి నిర్ణయించి కౌలుదారులకు తెలియజేయడం జరిగినది ఇట్టి సమావేశమునకు సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉమ్మడి నల్లగొండ జిల్లా వారు విచ్చేయు చున్నారు అలాగే హుజూర్నగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు తహసీల్దార్ వారిని ఇట్టి సమావేశమునకు ఆహ్వానించడం జరిగినది. ప్రస్తుతం సంవత్సరమునకు ఎకరా ఒక ఇంటికి 4000 రూపాయలు కౌలు ఉన్నది ఇట్టి కవులు పెంపుదల హాజరైన వారి సమక్షంలో నిర్ణయం చేయబడును

# పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన పట్టణ బిజెపి పార్టీ కమిటీ

నేరేడుచర్ల జూన్ 15(నిజం చెపుతాం న్యూస్): పాత నేరేడుచర్ల గ్రామంలోఇటీవల కాలంలో మరణించిన కుటుంబాలకు ఆదివారం ఆర్థిక సాయం అందించిన పట్టణ బిజెపి నాయకులు 1) కొమ్మగాని రాములు2) మల్లికంటి గోపయ్య 3) ఆవుల కృష్ణయ్య ల కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది, ఈ సందర్భంగా నేరేడుచర్ల పట్టణ బిజెపి కమిటీ తరపున ప్రతి కుటుంబానికి 25కేజీల రైస్ బ్యాగులను అందించడం జరిగిందిఅదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేది ఏమనగా వీరిలో అసలు ఇల్లే లేని కుటుంబాలు ఉన్నాయని కావున ప్రభుత్వం వీరికి ఇందిరమ్మ ఇళ్లను వెంటనే మంజూరు చేయాలని తెలియజేస్తున్నాముమానవత్వం గలవారు ముందుకు వచ్చి ఈ కుటుంబ సభ్యులకి ఆర్థికసాయం అందించి ఆపదలో వీళ్ళ కుటుంబ సభ్యులకు తోడ్పాటు ఇవ్వగలరని



కోరుతున్నాముఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి,సూర్యాపేట జిల్లా నాయకులు తాళ్ల నరేందర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, బిజెపి పట్టణ ఆఫీస్ ఇంచార్జ్ దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మ దిన వేడుకలలో యలమంచి ఉదయ్ కిరణ్ బృందం

శేరిలింగంపల్లి, జూన్ 15 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) :- తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు యలమంచి ఉదయ్ కిరణ్ తన బృంద సభ్యులతో కలిసి ప్రజాభవన్ లో వారి జన్మ దిన సందర్భంగా కలిసి భట్టి విక్రమార్క కి పుష్పగుచ్ఛం సమర్పించి, శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సంక్షేమ పట్ల భట్టి విక్రమార్క చూపుతున్న నిబద్ధత, శ్రమ, వినమ్రత ప్రజల్లో ఎంతో ప్రేరణనిస్తుంది అని యలమంచి ఉదయ్ కిరణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శరత్, కృష్ణ, వంశీ, నాగచారి, నాగ సాయి, దిలీప్, గోపీ, రాజు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ గారు మాట్లాడుతూ.. భట్టి విక్రమార్క ప్రజల పట్ల అపారమైన మమకారంతో, నిబద్ధతతో పనిచేస్తున్నారు. ఆయన్నిలా ప్రజల అభివృద్ధికి పాటుపడే నాయకుడిగా చూడటం గర్వకారణం. ఆయనకు ఆయురారోగ్యాలతో పాటు మరిన్ని విజయాలు కలగాలని మనసారా కోరుకుంటున్నాం" అని తెలిపారు.



# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు

నేరేడుచర్ల, జూన్ 15 (నిజం చెపుతాం న్యూస్): వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉదయాస్తమన సేవలు వాసవి క్లబ్ అంటేనే సేవా రంగంలో ఎప్పుడూ ముందుంటుంది. అందులో భాగంగా శనివారం స్థానిక శివాలయంలో గోవుపహకోసం గరుకు స్తంభము రామాలయం దగ్గర రెండు సిమెంట్ బెంచీలు, అంగవైకల్యాన్ని నిరోధించడానికి సృజనాత్మకత కిట్లు అంగన్వాడి ఉపేంద్రకు, ఆశ వర్కర్ సీతమ్మకు అందజేశారు, చెప్పులు కుట్టే వారికి గొడుగు దానికి సంబంధించిన సామాగ్రి, ఝాన్సీ అనే మహిళా రైతుకు వెంకటయ్య అనే రైతుకు చిరు సన్మానం చేశారు గవర్నమెంట్ స్కూల్ కి వాటర్ ట్యాంక్పఅందజేశారు, ల్యాబ్ రవి ద్వారా షుగర్ వ్యాధి పరీక్షలను నిర్వహించడం జరిగింది,మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు వచ్చిన అతిథుల్ని సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గుమ్మడి వెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ గవర్నర్ హెూం క్లబ్ ఎప్పుడూ సేవా కార్యక్రమాలు చేస్తూ నేరేడుచర్ల వాసవి క్లబ్ వనిత క్లబ్ ఎప్పుడు సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి దాత గుమ్మడి వెల్లి శ్రీనివాస్ గెస్ట్ ఆఫ్ హానర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ లకుమారపు మల్లయ్య రీజియన్ చైర్మన్



వెచ్చా సతీష్,రీజియన్ సెక్రటరీ లకుమారపు,జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహారావు, డిస్టిక్ ఇంచార్జ్ కందిబండ శ్రీనివాస్,డిస్టిక్ ఇంచార్జ్ సిల్వర్ స్టార్ కొత్త లక్ష్మణ్, డిస్టిక్ ఇన్చార్జ కంది బండ వాసంతి, డిస్టిక్ ఇంచార్జ్ వీరవెల్లి శ్రీలత, వాసవి క్లబ్ అధ్యక్షులు అయితా కృష్ణ సుమంత్ వనితా క్లబ్ అధ్యక్షురాలు గరిణె జ్యోతి, సెక్రటరీ గరిణెవాసు, ట్రెజరర్ చెరుకు రాము, సెక్రటరీ చెరుకు కవిత, ట్రెజరర్ రేపాల ఊర్మిళ, ఈగ భాగ్యలక్ష్మి, పోలిశెట్టి వెంకటేశ్వర్లు నటరాజ్, జూలూరిహాహాఅశోక్, గోపాలకృష్ణ, పాల్గొన్నారు.

# ఖేడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివకుమార్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 15(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండలం తుర్కాపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,నారాయణఖేడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బావుగి శివ కుమార్ గత కొద్ది రోజుల నుంచి ఆరోగ్యం బాగాలేనందున ఆదివారం రోజు సాయంత్రం వారి ఇంటికి వెళ్ళి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితో పాటు నారాయణఖేడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,తుర్కాపల్లి తాజా మాజీ సర్పంచ్ కుమ్మరి పరమేష్నాయకులు వింజమూరి భూమన్న, శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు హన్మగౌడ్,మంగలి సంతోష్,ఊరటి పండరి, బాకం వీరారెడ్డి,ఉరటి సాయిలు,విట్టల్ గౌడ్,బాల్ రెడ్డి,యెల్లా గౌడ్,మల్లా



గౌడ్,సుధాకర్, తోట్ల రమెష్, జ్ఞానేష్వర్,గోవిందు తుకారామ్,చింటు నరేష్,కిషోర్ గౌడ్ తదీతరులు ఉన్నారు.

# నూతన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పి .సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 15((నిజం చెపుతాం) జహీరాబాద్ నియోజకవర్గం లోని న్యాల్కల్ మండల పరిధిలోని ఛాల్కీ చౌరస్తా లో ఆదివారం రోజు ఆప్తులు శ్రీ నాథన్ డాని గారి నూతన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనీ వారికి శుభాకాంక్షలు తెలిపిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వారితో పాటు పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, దేవదానం కాంగ్రెస్ నాయకులు,యేశప్ప,నితేష్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో శాస్త్రచికిత్స పొంది ఇంటికీ వచ్చిన ఊరటి జైపాల్ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 15(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండలం తుర్కాపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఊరటి సాయిలు గారి కుమారుడు ఊరటి జైపాల్ ఇటీవల మదీన గూడా లోని శ్రీకర్ ఆసుపత్రి లో శస్త్రచికిత్స చేసుకొని ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని శనివారం రోజు సాయంత్రం తుర్కపల్లి గ్రామంలోని వారి ఇంటికి వెళ్ళి వారి ఆరోగ్యం గురించి తెలుసుకున్న నారాయణఖేడ్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితో పాటు నారాయణఖేడ్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, తుర్కాపల్లి తాజా మాజీ సర్పంచ్ కుమ్మరి పరమేష్నాయకులు వింజమూరి భూమన్న,ఆత్మ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,హన్మగౌడ్,మంగలి సంతోష్,ఊరటి పండరి, భకం వీరారెడ్డి,ఉరటి సాయిలు,విట్టల్ గౌడ్,యెల్లా గౌడ్,మల్లా గౌడ్,సుధాకర్,తోట్ల



రమేష్,జ్ఞానేష్వర్,గోవిందు తుకారామ్,చింటు నరేష్,కిషోర్ గౌడ్ తదీతరులు ఉన్నారు.

# మాజీ వార్డు సభ్యులు మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ (నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండలం తుర్కాపల్లి గ్రామానికి చెందిన నాయకొటి సాధక్ ఆలీ మాజీ వార్డు సభ్యులు ఇటివల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని శనివారం రోజు సాయంత్రం వారి కుటుంబాన్ని కలిసి మనోధైర్యం చెప్పిన నారాయణఖేడ్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితో పాటు నారాయణఖేడ్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,తుర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ కుమ్మరి పరమేష్నాయకులు వింజమూరి భూమన్న,ఆత్మ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,హన్మగౌడ్,మంగలి సంతోష్,ఊరటి పండరి,ఉరటి



సాయిలు,విట్టల్ గౌడ్ బల్ రెడ్డి,యెల్లా గౌడ్,మల్లా గౌడ్,సుధాకర్,తోట్ల రమేష్,జ్ఞానేష్వర్,గోవిందు తుకారామ్,చింటు నరేష్,కిషోర్ గౌడ్ తదీతరులు ఉన్నారు.

# కేంద్రమంత్రి పియూష్ గోయల్ తో సీఎం చంద్రబాబు భేటీ...

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖామంత్రి పియూష్ గోయల్‌తో సమావేశమయ్యారు. ఏపీ రాజధాని అమరావతిలో జరిగిన ఈ భేటీలో రాష్ట్రానికి చెందిన పలు కీలకమైన అంశాలపై ఇరువురు నేతలు కూలంకషంగా చర్చించారు. రాష్ట్ర రైతులు, పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# ,బంద్‌కు పిలుపునిస్తూ మావోయిస్టుల లేఖ..



చర్ల జూన్ 15 (నిజం చెపుతాం)తెలుగు రాష్ట్రాల బంద్‌కు మావోయిస్టులు పిలుపునిచ్చారు. ఈనెల 20న ఏపీ, తెలంగాణలో బంద్ నిర్వహించాలని కోరుతూ మావోయిస్టు పార్టీ తెలంగాణా అధికార ప్రతినిధి జగన్ ఆదివారం సోషల్ మీడియా వేదికగా లేఖ విడుదల చేసారు.ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసేందుకు బంద్ చేపట్టాలన్నారు.బంద్ ను విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఒక పక్క ఆపరేషన్ కగార్ పేరుతో దండకారణ్యంలో మావోయిస్టుల ఏరివేత ముమ్మరంగా కొనసాగుతున్న నేపథ్యంలో మావోయిస్టులు బంద్ కు పిలుపునివ్వడం చర్చనీయాంశమైంది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ అప్రమత్తమైంది. మారుమూల అటవీ గ్రామాల్లో నిరంతరం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు, ప్రధాన కూడళ్ళలో వాహనాల తనిఖీలను ముమ్మరంగా జరుపుతూ అనుమానితులను అదుపులోకి తీసుకొని ప్రశ్నించి వదిలేస్తున్నారు.

# బెస్ట్ అవైలబుల్ బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలి

**- బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల నిధుల విడుదల విషయంలో తక్షణమే ముఖ్యమంత్రి గారు స్పందించాలి**

సోమాజిగూడ , జూన్ 15( నిజం చెప్తాం), ఆదివారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో 2 సంవత్సారాల నుండి 200 కోట్ల నిధులు విడుదల చేయాల్సి ఉండగా ఇప్పటికి ఆ నిధుల జాడే లేదనీ ప్రశ్నించారు, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల రాష్ట్ర అధ్యక్షులు కేస వీరన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో 237 జెస్ట్ అవైలబుల్ స్కీమ్ ను ఎస్సీ ఎస్టీ విద్యార్థుల విద్య అభ్యాసం కొరకు ప్రైవేట్ స్కూళ్ల లో నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల లో మొత్తం 26 వేల మంది చదువుకుంటున్నారు. ఇందులో 19 వేల మంది ఎస్సీ క్యాటగిరీ, 7వేల మంది ఎస్టీ క్యాటగిరీ గిరిజన విద్యార్థులున్నారు. గత 30 సంవత్సరాల క్రితం ఈ పథకాన్ని ఆనాటి ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా అణచివేతకు గురైన వర్గాలకు చెందిన వారు, తమ కుటుంబాల్లో చదువుకుంటున్న మొదటితరం వారు, ఎక్కువ మంది జోగిని వ్యవస్థకు గురైన వారి పిల్లలు, వ్యవసాయ కూలీల పిల్లలు ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్న వారు.ఈ పథకం ద్వారా పేద దళిత మరియు గిరిజన కుటుంబాలలో తొలితరం వారు చదువుకునే అవకాశం కల్పిస్తు న్నారు, వీరితో పాటు వ్యవసాయ కూలి పిల్లలు కూడా చదువుకుంటుంన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం %ాజ% మరియు %ూ% విద్యార్థులకు జిల్లా జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించి నోటిఫికేషన్ ద్వారా దరఖాస్తులను సేకరించి జిల్లా కలెక్టర్ గారి సమక్షంలో లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థులను ఎంపిక ప్రక్రియ జరుగుతున్నది. ఎంపికైన విద్యార్థులను తల్లిదండ్రులు కోరుకున్న జిల్లాలోని ప్రైవేటు %దీూా%స్కూల్స్‌ సీటును కేటాయిస్తున్నారు. ఈ స్కీం ద్వారా %ఖూా, ×=ూ%, వందలాది %ఙశీష్‌శీతీం% మరియు వేలాది మంది సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఉద్యోగులుగా సమాజిక భద్రతతో గౌరవప్రదమైన స్థాయిలో ఉన్నారు. ఈ స్కూళ్ళలో ఉత్తీర్ణత తో పాటు మంచి వ్యక్తిత్వన్ని కలిగిన పౌరులుగా తీర్చిదిద్ద బడుతున్నారు. %ాజ% విద్యార్థులకు 1వ తరగతిలో డేస్కాలర్స్ ఒక్కొక్క విద్యార్థికి రూ.28వేలు రెసిడెన్షియల్ విద్యార్థుల ఒక్కొక్కరికి రూ.42వేలు చొప్పున స్కాలర్షిఫ్ ఇస్తూ అడ్మిషన్స్ ప్రభుత్వం కల్పిస్తున్నది. గిరిజన (%ూ%) విద్యార్థులకు 3, 5, 8 వ తరగతిలో ఒక్కొక్క విద్యార్థికి రూ.42వేలు చెల్లిస్తూ అడ్మిషన్స్ ఈ ప్రైవేట్ %దీూా% పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్నది. ఈ ఫీజుతో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, భోజనం, యూనిఫామ్స్, టెక్ట్బుక్స్ మరియు నోట్బుక్లో పాటు వసతి కూడా యాజమాన్యంవారు కల్పిస్తున్నారు.ప్రతి పాఠశాలలో చదువుతున్నది ఎస్సి, ఎస్టీ (గిరిజన) పిల్లలు కాబట్టి



ఇలాంటి తారతమ్యాన్ని చూపించడం తగదని పేద విద్యార్థులకు లబ్ది చేకూర్చే ఇలాంటి పథకానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం శోచనీయమని వారు అన్నారు... ఇది విద్యా వ్యవస్థకు గొడ్డలి పెట్టు లాంటిదనీ చెప్పుకొచ్చారు, ఇప్పటికైనా 200కోట్ల నిధులను విడుదల చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశం లో కేశ వీరన్న రాష్ట్ర అధ్యక్షులు, యాదగిరి శేఖర్ రావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మారం లింగారెడ్డి, ఎస్ జయసింహ గౌడ, లక్ష్మీకాంత్ రెడ్డి, అభిలాష్, ఉపేంద్ర, డా.బాలారెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఐదుగురు గల్లంతు నలుగురు మృతదేహాలు గుర్తింపు





ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 15 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా బాసరలో విషాదం చోటుచేసుకుంది. పవిత్ర గోదావరి ఒడిలో పుణ్యా స్నానానికి అని దిగిన ఐదుగురు భక్తులు గల్లంతయ్యారు. నలుగురిని గజా ఈతగాళ్లు వెలికి తీశారు. మరొకరి మృతదేహం కోసం అన్వేషిస్తున్నారు. మృతులంతా హైదరాబాద్ నగరానికి చెందినవారుగా గుర్తించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని శవపంచనామాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం బాసర జ్ఞాన సరస్వతి దేవిని దర్శించుకునేందుకు కుటుంబ సమేతంగా ఈ భక్తులు వచ్చినట్లు చెబుతున్నారు. మరిన్ని వివరాలు తెలియవలసి ఉంది.

# ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**- రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన పైడిపల్లి కిషోర్ కుమార్.ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు**

బోనకల్, జూన్ 15. నిజం చెపుతాం:జనహృదయనేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పాలిట పెన్నిధి..మధిర శాసనసభ్యులు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు,డిప్యూటీ సీఎం.గౌరవనీయులు మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేకు కత్తిరించి అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా పైడిపల్లి కిషోర్ కుమార్ %ు% రామ కోటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభ్యున్నతిలో తనదైన ముద్ర వేసుకొని మధిర నియోజకవర్గ నీ అత్యున్నత స్థానానికి తీసుకెళ్తున్న భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా ఆదివారం ఆశ్రయ సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. అలాగే ప్రతి నిమిషం ప్రతిరోజు మధ్యలో నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తూ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్న బట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు,తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు చేశారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంధన్ నాగేశ్వరరావు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మరుపల్లి ప్రేమ కుమార్. ఆశ్రమ సేవా సొసైటీ అధ్యక్షులు ఇరుగు నవీన్, ఉపాధ్యక్షు లు తగరం రమేష్, సొసైటీ సభ్యులు, బీసీ సెల్ అధ్యక్షుడు కందుల పాపారావు, పెద్ద బీరువల్లి గ్రామ అధ్యక్షులు ఆళ్ల మోహన్ రావు .యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ భద్రూ



నాయక్. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జన ప్రియ కుమార్. మదిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షుడు రాజేష్. ఉప అధ్యక్షుడు రాకేష్. హేమను.చెప్పకట్లపాలెం మాజీ సర్పంచ్ సుబ్బారావు. లెనిన్ తదితరులు పాల్గొన్నారు...

# బాసరలో భక్తుల మృతి దురదృష్టకరం



జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్బాసర గోదావరి నదిలో యాత్రికుల మృతి పై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ విచారం వ్యక్తం చేశారు. ఆదివారం ఆమె విడుదల చేసిన ప్రకటనలో హైదరాబాద్‌కి చెందిన భక్తులు బాసర దేవస్థాన దర్శనానికి వచ్చి గోదావరిలో స్నానం చేస్తుండగా ఐదుగురు మృతి చెందడం దురదృష్టకరమని తెలిపారు. గతంలోనే నది సమీపంలో మెట్లు ఏర్పాటుచేసిన ప్రాంతం మినహా ఇతర ప్రాంతాల్లో స్నానాలు నిషేధించామని పేర్కొన్నారు. భద్రతా పరంగా ఈ నిబంధనలను మరింత కఠినంగా అమలు చేస్తామని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటికే బైంసా ఆర్డీవోతో మాట్లాడినట్లు తెలిపారు. ఘటనపై సమీక్షించి, సహాయక చర్యలు తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. భక్తుల భద్రతకు సంబంధించి పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం..ఆదరణ సేవ ఫౌండేషన్.లలో అంగరంగ వైభవంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు.

మధిర ,జూన్ 15. నిజం చెపుతా%శీ%: జనహృదయనేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పాలిట పెన్నిధి.దళితుల పాలిట దేవుడు.మధిర శాసనసభ్యులు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు,డిప్యూటీ సీఎం.గౌరవనీయులు మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మధిర 15వ వార్డు మాజీ కౌన్సిలర్ కోనా ధని కుమార్ నేతృత్వంలో ఆదరణ సేవ ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో. ఆర్కే ఫౌండేషన్..అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేకు కత్తిరించి అనంతరం అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా కోనా ధని కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభ్యున్నతిలో తనదైన ముద్ర వేసుకొని మధిర పట్టణాన్ని అత్యున్నత శిఖరాలకు తీసుకెళ్లి మధిర కీర్తి ప్రతిష్టలు నలుమూలు తెలియజేసిన అపర భగీరథుడి జన్మదిన వేడుకలు ఆదరణ సేవా ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో, ఆర్కె ఫౌండేషన్, జరుపుకోవడం ఎంతో సంతోషకరం అంటూ ఆశ్రమంలో, ఆశ్రయం పొందుతున్న మతిస్థిమితం కోల్పోయిన వారికి దగ్గరుండి అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులకు ఫౌండేషన్ నిర్వాహకులు నిస్సిహరిణి, దోర్నాల రామకృష్ణ, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ నెహ్రూ, మధిర మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,కరివేద సుధాకర్ రావు, రంగా శ్రీనివాసరావు, పారుపల్లి విజయ్ కుమార్, కోట వెంకటకృష్ణ, దేవి శెట్టి రంగారావు, యన్నం కోటేశ్వరరావు, మునుగోటి వెంకటేశ్వరరావు, మొండితోక సుధాకర్, కటికల సీతారామిరెడ్డి, పల్ల పోతు ప్రసాదరావు, సిద్ధంశెట్టి సందీప్, కర్లపూడి వాసు, చేరుకూరి నాగార్జున, ఎల్వీ రెడ్డి, దురిచేటి జగన్నాథ చారి,





బోయపాటి వెంకటేశ్వర రావు, గద్దల నాని, కొంగర రవి, గద్దల రాజ, సామినేని రామనాథం తదితరులు పాల్గొన్నారు

# నిర్మల్ జిల్లాలో బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీపీ కిడ్నాప్ కలకలం



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 15 ( ని జ ం చెపుతాం)నిర్మల్ జిల్లా మామడ మాజీ మంత్రి ఎంపీపీ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్ బీ ఆర్ ఎస్ నాయకులు హరీష్ కుమార్ ను గుర్తు తెలియని అగంతకులు కిడ్నాప్ చేశారు. ఆదివారం తెల్లవారుజామున మామడ మండలం పొన్కల్ లోని నివాసంలో నుంచి ఆయన కారులో ఎత్తుకెళ్లారు. అగంతకులు తనకు మూడు కోట్ల రూపాయలు డిమాండ్ చేసినట్టు చెప్తున్నారు. అదే సమయంలో హరీష్ కుమార్ తన సన్నిహితులకు ఫోన్ లు చేసి నగదు అరేంజ్ చేయాలని కోరినట్లు సమాచారం.

# కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదింటి కుటుంబాల ఇంటి నిర్మాణం సహకారం

**- ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమంలో**

**- చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి**

సంస్థాన్ నారాయణపురం,చిమిర్యాల,జూన్15,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని చిమిర్యాల గ్రామం దౌల గణేష్ ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు,చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యములో దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలను,ఇల్లు లేని కుటుంబాలను గుర్తించి ఇందిరమ్మ ఇల్లును ఇవ్వటం జరిగింది.ప్రజా పాలనలో పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలైన గృహలక్ష్మి,విద్యార్థులు సన్న బియ్యం,పంపిణీ గృహజ్యోతి,రాజీవ్ యువ వికాసము పథకాలను,గ్రామీణ ప్రాంతాలలో యువతకు చేరవేయాలని సంకల్పముతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ఆదేశానుసారము పేదలందరికీ పార్టీలకు





అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందివ్వడం జరుగుతుంది ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కేసాని రాజు,మండల నాయకులు సుర్వి ముత్యాలు,మాజీ ఉపసర్పంచ్ సుర్వి రాజు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టి. పి.సి.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ కి ఘన సన్మానం

**- ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్**



ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో జూన్ 15 (నిజం చెపుతా%శీ%) తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీవల ప్రకటించిన టిఫిసిసి కార్యవర్గంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమించిన ఎంబడి రాజేశ్వర్ కి ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ కిషన్ సెల్ జిల్లా ఉపధ్యక్షులు కంబ్లె సూర్యకాంతం ఖానాపూర్ మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాశామోళ్ల అశోక్ శేఖర్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఎంబడి రాకేష్ దుదరావు నాయక్ ఆడేలి డైరక్టర్ జగత్ ప్రసాద్ ఆదివారం శాలువా పూల మొక్కలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంబడి రాజేశ్వర్ సేవలను గుర్తించినా అధిష్టానం ఆయనకు పార్టీలో సముచిత స్థానం కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టననికి. తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నిర్మల్ జిల్లా డి సి సి శ్రీహరి రావు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ నారాయణ రావు పటేల్ వారికీ ప్రతేక ధన్యవాదములు తెలియజేసారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# రిజర్వేషన్ ల పై స్పష్టత ఇచ్చిన తర్వాత నే ఎన్నికలు పెట్టాలి : దొంకేనా రాజు గౌడ్

తుర్కపల్లి, జూన్ 15(నిజం చెపుతాం) : రిజర్వేషన్ ల పై స్పష్టత ఇచ్చిన తర్వాత నే ఎన్నికలు పెట్టాలని బీజేపీ నాయకుడు దొంకేనా రాజు గౌడ్ అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42%రిజర్వేషన్ ఇవ్వకుండా ఎలా 15 రోజులలో ఎన్నికలు నిర్వహిస్తారు అని అన్నారు.42%రిజర్వేషన్ ఇవ్వకుంటే తెలంగాణ లో కాంగ్రెస్ ని ఉ ండనివము అని అన్నారు.అసలు బీసీ లకు



మోసం చేయటం కాంగ్రెస్ కు అలవాటు హే అని,ఇప్పటికి అయినా కాంగ్రెస్ బీసీ నాయకులురా ఆలోచించలని, మన బీసీ లకు అన్యానం జరుగుతుంటే,అగ్రనాయకులకు సలాం కొడుతూ కూర్చోకండి అని,బీసీ లు అందరు కలిసి కట్టుగా కొట్లాడి 42%రిజర్వేషన్ కోసం పోరాటం చేయాలనీ పిలుపునిచ్చారు.

# దేశానికీ రోల్ మోడల్ నిలిచినా రాహుల్ గాంధీ ఆలోచనలే మనకు స్ఫూర్తి..

**- దేశానికీ రోల్ మోడల్ నిలిచినా రాహుల్ గాంధీ ఆలోచనడీసీసీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ**

సంస్థాన్ నారాయణపురం,జూన్15,(నిజం చెపుతాం): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా మెజారిటీ స్థానాలలో సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పీటీసీ గెలుపొందటానికి ప్రతి కార్యకర్త కృషి అవసరం అని డీసీసీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ అన్నారు.సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మండల పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీకి క్యాడరే బలం బలగం అన్నారు.మునుగోడు అభిరుద్ధికి అన్ని విధాలుగా నిరంతరం అహర్నిశలు కృషి చేస్తున్న మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,నాయకత్వంలో నాయకులు,కార్యకర్తలు ఐక్యమత్యంతో ముందుకు నడువాలని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రము సంక్షేమం,అభిరుద్దిలో ప్రగతి బాటలో నడుస్తుందని అన్నారు.పారిశ్రామికంగా అభిరుద్ధి కి పెట్టుబడుల రాబట్టి యువతకు ఉద్యోగం ఉపాధి అవకాశాలు మెరుగు పరిచడమే కాకుండా రాష్ట్ర ఆర్థిక అభిరుద్ధి జరుగుతుందన్నారు.మారుతున్న సమాజంలో వెనుకబడిన మహిళలలో ఆర్థిక సాధికారత సాధించేందుకు ప్రణాళికలు రూపాకల్పనా చేస్తుందని,యువతలో దాగివునా శక్తి సమర్థ్యలకు,నైపుణ్యలకు తగ్గట్లుగా ప్రోత్సహం చేస్తున్నారన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా 2లక్షల రైతు రుణమాఫీ,మహిళకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూ.లకే వంట గ్యాస్ సబ్సిడీ,రాజీవ్ యువ వికాసం, 5లక్షల రూ.లతో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు,పేదల గృహ లకు గృహజ్యోతి ఫథకం కింద 200 యూనిట్ల కరెంట్ బిల్లుల మాఫీ,రేషన్ దుకాణం ద్వారా సన్న



బియ్యం పంపిణి,రూ.10 లక్షల తో ఆరోగ్య శ్రీ పథకం,పంపిణి అందిస్తూ ఒక్కొకటిగా అమలు చేస్తూన్నా ఘనత సీఎం రేవంత్ రెడ్డి ది,మంత్రులదని అన్నారు.ఈ పథకాలలో టెక్నీకల్ ప్రాబ్లంతో రాణి ప్రజలు సంబంధిత ఆఫీసుల లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.రాబోయే రోజులల్లో కొత్త రేషన్ కార్డులు,మహిళకు మహాలక్ష్మి పథకం,అందించడం తోపాటుగా రైతు భరోసా నిధులు విడుదల చేయుటకు అధికార యంత్రంగం నిమగ్నమైందని అన్నారు. సీఎం రేవంతరెడ్డి పాలనలో అమలు చేస్తున్న ప్రజాదరణ పొందిన పథకాలపై విపక్షాలు విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు.పార్టీ గెలుపు కొరకు కష్టపడ్డా కార్యకర్తలకు నాయకులకు,మంచి గుర్తింపు పొందుతరాని అన్నారు.ఈ సమావేశంలో డీసీసీ కార్యదర్శిలు నోముల మాధవరెడ్డి,ఏపూరి సతీష్,మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కరెంటోతు శ్రీనివాస్ కురిమిద్ద గోపాల్ బాత్కా శేఖర్ యాదవ్,జక్కల యాదయ్య బొల్లేపల్లి బిక్షం గౌడ్,రాస మల్ల గాలయ్య మహేశ్వరం విగ్నేష్,యువజన కాంగ్రెస్ నాతి లక్ష్మణ్ గౌడ్,ఎర్రోళ్ల లింగస్వామి,మందుగుల రామ్మూర్తి,తదితరులు,పాల్గొన్నారు.లే మనకు స్ఫూర్తి..

# మిత్రుడి కుటుంబానికి అండగా 101000/- లక్ష వెయ్యి రూపాయలు ఫిక్స్ డిపాజిట్...

**- పదో తరగతి విద్యార్థులు ఆ కుటుంబానికి అండగా నిలిచారు.**
**- మానవత్వాన్ని చాటుకున్న తోటి విద్యార్థులు**

ఏదుల మండలం రిపోర్టర్ జూన్ 15 (నిజం చెపుతాం)ఏదుల మండల%శీ%చెన్నారం గ్రామం లో 20/04/2025 రోజున సతీష్ (29)అనే యువకుడు అనారోగ్యం తో మరణించడం జరిగింది. ఇది తెలుసుకున్న పదో తరగతి క్లాస్ మెంట్స్ అందరూ కలసి ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడం కోసం 101000 (లక్ష ఒక వెయ్యి ) రూపాయలు తన పెద్ద కూతురు పైన " సుకన్య సమృద్ధి యోజన " పథకం కింద ఫిక్స్ డిపాసిట్ చేసి అకౌంట్ బుక్ నేడు ఆ కుటుంబానికి ఇవ్వడం



జరిగింది.బంకల అజయ్, మాగ బులు,రమేష్, పర్వతాలు,రాజశేఖర్, రవి,నాగరాజు,శివ,దాసు,

# నేడు రైతులతో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్..

**- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల రైతులతో ముఖాముఖి**
**- చెన్నారం క్లస్టర్ నందు రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలి..**

ఏదుల మండలం రిపోర్టర్ జూన్ 15 (నిజం చెపుతాం)నేడు అనగా తేది 16-06-2025 మధ్యాహ్నం మూడు గంటలకు చెన్నారం లోని రైతువేదిక నందు రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 1031రైతు నేస్తం వీడియో కాన్ఫెరెన్సుల ప్రారంబోత్సవం మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల




నాగేశ్వరరావు రైతులతో ముఖాముఖి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొంటారు.కావున ఈ కార్యక్రమంలో చెన్నారం, చీర్కపల్లి, గొల్లపల్లి గ్రామాల రైతులు,ప్రజాప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు చెన్నారంలోని రైతువేదిక నందు పాల్గొనగలరు.

# రుద్రవరం గ్రామ అంబేద్కర్ యూత్ అధ్యక్షునిగా వంకాయల రాహుల్

వేములవాడ,జూన్ 15,(నిజం చెపుతాం)వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం ఆర్ అండ్ ఆర్ కాలనీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ను ఆదివారం యూత్ సభ్యులు నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షునిగా



వంకాయల రాహుల్, ఉ పాధ్యక్షుడిగా మాదాసు రోహిత్ ,క్యాషియర్ గా వంకాయల రంజిత్, ఇన్చార్జిగా అనిల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సందర్భంగా అధ్యక్షుడు రాహుల్ మాట్లాడుతూ యూత్ శ్రేయస్సుకు కట్టుబడి ఉంటానని అన్నారు.

# ఉద్యమ గాయనీ గాయకులకు ఉద్యోగాలు కల్పించాలి

**- ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్లపోశెట్టి**

వేములవాడ, జూన్ 15, (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణం పెట్టిన ఉద్యమ కళాకారులకు న్యాయం జరగాల్సిన అవసరం ఉందని, వారిని గుర్తించి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్లపోశెట్టి కోరారు. ఆదివారం కరీంనగర్ కళాభారతిలో జరిగిన "పాటల పల్లకి" కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు విస్తరించిన ఈ కార్యక్రమానికి నేర్నాల కిషోర్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్లపోశెట్టి, ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు, కార్యక్రమ నిర్వాహకులు చక్రాల రఘు, గోనెల సమ్మయ్య మరియు వివిధ జిల్లాల బాధ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా యెల్లపోశెట్టి మాట్లాడుతూ %-% "తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమ గాయనీ గాయకులు కీలకపాత్ర పోషించారు. గోనె గొంగడి, డప్పు, గజ్జెలతో పాటల పల్లకిని మోసిన వారు ఎండనకా వాననకా రాష్ట్ర సాధన కోసం పోరాడారు. కానీ వారికి తగిన గౌరవం లభించలేదు. గత ప్రభుత్వాలు వారిని నిర్లక్ష్యం చేశాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు



తీసుకోవాలని కోరుతూ, ఉద్యమ కళాకారుల గుర్తింపుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, అర్హులకు ఉద్యోగాలు కల్పించాలని, సాంస్కృతిక సారధి కింద 1000 మందికి ఉపాధి అవకాశాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అదేసమయంలో వృద్ధ కళాకారులను రాష్ట్ర సాలకులుగా గుర్తించి వారికీ నెలకు రూ.25,000 గౌరవవేతనం ఇవ్వాలన్నారు. కార్యక్రమం అనంతరం కరీంనగర్ జిల్లా శ్రీ తపాలా లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నిర్వహించిన మహా చండీయాగం ముగింపు కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# ఎట్టకేలకు వేములవాడలో ప్రారంభమైన ఆలయ మెయిన్ రోడ్ విస్తీరణ పనులు...

**- మటన్ మార్కెట్ వద్ద కూల్చివేతలను ప్రారంభించిన అధికారులు**
**- మూల వాగు బ్రిడ్జి నుండి రాజన్న ఆలయం ముందు వరకు కూల్చివేతలు**

వేములవాడ,జూన్ 15,(నిజం చెపుతాం) ఎట్టకేలకు వేములవాడ పట్టణానికి రాజయోగం శ్రీకరానికి రాజన్న ఆలయ మెయిన్ రోడ్డు కూల్చివేత పనులు మొదలైంది.అమరవీరుల స్తూపం నుండి రాజన్న ఆలయం వరకు కూల్చివేతలు.పోలీస్ బందోబస్తు మధ్యన మటన్ మార్కెట్ వద్ద కూల్చివేతలను ప్రారంభించిన అధికారులు.ఇప్పటికే 60 మంది వరకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించిన ప్రభుత్వం.మిగతా వారి చెక్కులను కోర్టులో డిపాజిట్ చేసినట్లు అధికారుల వెల్లడి.పోలీస్ లతో బందోబస్తు ఏర్పాటు చేసి కూల్చివేస్తున్న అధికారులు.మూలవాగు బ్రిడ్జి నుండి రాజన్న ఆలయం



వరకు రోడ్ వెడల్పు కోసం 47 కోట్లు కేటాయించిన ప్రభుత్వం.మరో మూడు నాలుగు రోజుల్లో పూర్తి కానున్న కూల్చివేతలు.

# రేణుక మాత గౌడ సంఘం అధ్యక్షులుగా బత్తిని ఎల్ల గౌడ్

వేములవాడ,జూన్ 15,(నిజం చెపుతాం)వేములవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది నూతన అధ్యక్షులుగా బత్తిని ఎల్ల గౌడ్ ప్రధాన కార్యదర్శి గా వెంగళ శ్రీకాంత్ గౌడ్ ఉపాధ్యక్షులుగా భైరగొని మల్లేశం గౌడ్ కోశాధికారి గా విక్కుర్తి అంజయ్య గౌడ్, సార నర్సయ్య గౌడ్, గౌరవ అధ్యక్షులుగా పొన్నం రవిచంద్ర గౌడ్, పులి రాజు గౌడ్, సభ్యులు బాలసాని తిరుపతి గౌడ్, పులి రాంగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కమీషనరేట్ పరిధిలో జాతీయ మెగా లోక్ అదాలత్ లో మొత్తం 13,048 కేసులు పరిష్కరించబడ్డాయి

రామగుండం జూన్ 15, (నిజం న్యూస్)80 సైబర్ క్రైమ్ కేసులలో బాధితులకు రూ.17,66,294 తిరిగి అందజేత..తేది :14 జూన్ 2025 రోజున జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా.. రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఉన్న వివిధ పోలీసు స్టేషన్లలో నమోదై అండర్ ఇన్వెస్టిగేషన్,కోర్టు విచారణలో ఉన్న ( కాంఫౌండబుల్) ఐపిసి కేసులు 536 పరిష్కరించబడ్డాయి.విపత్తు నిర్వహణ కేసులు 1432 పరిష్కరించబడ్డాయి.పెట్టి కేసులు 56 పరిష్కరించబడ్డాయి.ఇ-పెట్టీ కేసులు 8568 పరిష్కరించబడ్డాయి.డ్రంక్ %డ% డ్రైవ్ కేసులు 2456 పరిష్కరించబడ్డాయి.మొత్తం13,048 కేసులు రిష్కరించబడ్డాయి.సైబర్ నేరాలకు సంబందించి రామగుండం కమిషనరేట్ పరిధిలో 78 కేసులలో.. బాధితులకు రిఫండ్ అయినా మొత్తం- 13,08,684. సిసిపిఎస్,పోలీస్ స్టేషన్ రామగుండంలో నమోదైన,2 కేసులలో బాధితులకు తిరిగి రిఫండ్ అయినా మొత్తం, రూ.4,57,610.మొత్తం సైబర్ నేరాలకు సంబంధించి బాధితులకు తిరిగి రిఫండ్ అయినా.. మొత్తం డబ్బులు రూ.17,66,294 చేయడం జరిగింది అని రామగుండము పోలీస్ కమీషనర్ పోలీస్ కమీషనర్



అంబర్ కిషోర్ ఝా తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారులు,కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి,రాజీ మార్గం రాజ మార్గమని,లోక్ అదాలత్ ద్వారా..సత్వర న్యాయం జరుగుతుందని,ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున టార్గెట్ కు మించి కేసులు పరిష్కరించ బడినాయి తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులను సిబ్బందిని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.త్వరలో కోర్టు సిబ్బందికి,ప్రతిరోజు మానిటర్ చేసిన అధికారులకు,త్వరలో రివార్డ్స్ అందజేస్తామని తెలిపారు.కమిషనరేట్ లో వివిధ సమావేశాలు ఏర్పాటు చేస్తూ..లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన రెండు జోన్ ల ప్రధాన న్యాయమూర్తి లకు,జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రతిరోజు శాంతి భద్రతల సమస్యలను పరిరక్షిస్తూ అదేవిధంగా కోర్టు డ్యూటీ విధులను పర్యవేక్షిస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషిచేసిన అధికారులు,సిబ్బంది తదితరులను సీపీ ప్రత్యేకంగా.. అభినందించారు.

# కేటీఆర్ కు నోటీసులు పంపించడం దుర్మార్గమైన చర్య

**-మండల బీఆర్ఎస్ అధ్యక్షులు తాత గణేష్.**

బయ్యారం:జూన్.15.(నిజం చెపుతాం)సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలుకు ప్రశ్నిస్తున్నందుకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఏసీబీ నోటీసులు జారీ చేపిస్తున్నారని ఇది దుర్మార్ధమైన చర్య అని బయ్యారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత గణేష్ ఓ ప్రకటనలో తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫార్ములా ఈ రేస్ కోసం హెచ్ఎండీఏ ఖాతా నుంచి పంపిన 44 కోట్లు సంస్థ అకౌంట్లోనే ఉ



న్నాయని కేటీఆర్ స్పష్టం చేసినప్పటికీ వాటిని వెనక్కి తెప్పించడం చేతకాని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఏసీబీ ద్వారా కేటీఆర్ కు నోటీసులు పంపారని విమర్శించారు.హైదరాబాద్ నగరానికి,తెలంగాణకు ఎంతో పేరు తెచ్చిన ఫార్ములా ఈ రేస్ ను అర్ధాంతరంగా రాజకీయ దురుద్దేశంతో రద్దు చేసి ఆ సంస్థ వద్ద ఉన్న రూ.44 కోట్ల ప్రజాధనాన్ని వెనకి తెచ్చే ప్రయత్నాన్ని ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టారని మండిపడ్డారు.నోటీసుల పేరుతో ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకునేందుకు కుట్ర చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.

# మొక్కల పేరుతో రైతులను మోసం చేయొద్దు



ఏటూరునాగారం జూన్ 15,(నిజం చెపుతాం):పోడు భూముల్లో మొక్కల పెంపకం పేరుతో రైతులను మోసం చేయొద్దని ఏటూరునాగారం కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు అన్నారు. చిన్నబోయినపల్లిలో అటవీ అధికారులతో మాట్లాడారు. రైతులకు ఉపయోగపడే మామిడి, నిమ్మ, జామ, దానిమ్మ, సపోటా, మొక్కలను పెంచి, అందులో వచ్చే ప్రతిఫలం రైతులకు అందేలా చూడాలన్నారు. పోడు రైతులు ఆందోళన చెందవద్దని, ఈ విషయాన్ని మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# ఓదెల మల్లికార్జున స్వామినీ దర్శించుకున్న కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి





రామగుండం ఆర్ సి, జూన్ 15,( నిజం న్యూస్)ఒగ్గు డోలు చప్పుళ్ళు,కావడి సల్ల తో ఘనస్వాగతం పలికిన గొల్ల కురుమలు.పూర్ణ కుంభ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు.స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నా మంత్రి వివేక్ వెంకటస్వామితీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించిన ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు.మంత్రి మాట్లాడుతూ...నాకు మంత్రి పదవి వస్తె నూటొక్క కొబ్బరి కాయలు కొడతా..అని నా అభిమాని అల్లం సతీష్ మొక్కుకున్నారు.మొక్కు తీర్చడానికి ఆలయానికి వచ్చాము.ఈ ఆలయాన్ని మానాన్నకాక వెంకటస్వామి ఎన్నోసార్లు దర్శించుకున్నారుఈ ఆలయానికి ప్రజల సౌకర్యార్థం కాక వెంకటస్వామి సీసీ రోడ్డు నిర్మించారు.ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఎంపీ నిధుల నుండి ఆలయ అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు మంజూరు చేస్తాం.

# ఎమ్మార్పీఎస్ కమిటీలను గ్రామ స్థాయి నుండి బలోపేతం చేసి జూలై 07 న ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**- ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జి బొర్రా బిక్షపతి మాదిగ**
**- మాదిగ విధ్యార్థి సమాఖ్య(ఎమ్మెస్ ఎఫ్) రాష్ట్ర కార్యదర్శి**
**- జిల్లా కో ఇంచార్జి భైరపోగు శివకుమార్ మాదిగ**







రాజాపూర్ మే 15, (నిజం చెపుతాం)ఆదివారం ఎమ్మార్పీఎస్ రాజాపూర్ మండల అధ్యక్షులు నరిగే యాదయ్య మాదిగ అధ్యక్షతన రాజాపూర్ మండల కేంద్రంలోని సాయిబాబా టెంపుల్ ఆవరణలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి మరియు మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి బొర్రా బిక్షపతి మాదిగ, భైరపోగు శివకుమార్ మాదిగలు ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా మాదిగ మరియు ఉప కులాల కోసం ఎస్సీ వర్గీకరణ సాధించాలనే దృఢ సంకల్పంతో పట్టు పట్టి ఇటు రాష్ట్ర ప్రభుత్వాలపై అటు కేంద్ర ప్రభుత్వాలపై వివిధ నిరసన కార్యక్రమాలు చేపట్టి చివరకు ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని,అదే నేపథ్యంలో భారతదేశంలోని సబ్బండ వర్గాల హక్కుల కోసం, వివిధ రకాలైన సమస్యలు చిన్నారి గుండె జబ్బుల పిల్లల కోసం పోరాడి ఆరోగ్యశ్రీని సాధించడం,వృద్ధుల వితంతువుల పెన్షన్లు,వికలాంగుల పెన్షన్లు,బియ్యం కోటా ఆరు కిలోలకు పెంచే విధంగా, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల కోసం ప్రమోషన్లలో రిజర్వేషన్లు సాధించడం వంటి ఎన్నో సమస్యలకోసం పోరాడినటువంటి ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమమని తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తి చేసుకుని 31వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా జూలై 7న గ్రామ గ్రామాన జెండా దిమ్మెలు నిర్మించి జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు, గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉ ద్యమానికి తోడ్పాటును అందించినటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణాలలోని నాయకులకు అందరికీ శాలువాలు కప్పి సత్కరించాలని తెలిపారు.రాజాపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన దిమ్మెను ఏర్పాటు చేయాలని స్థలాన్ని కూడా ఎంపిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పీ ఉమ్మడి జిల్లా ఇంచార్జి టైగర్ జంగయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చళ్ళ వినోద్ కుమార్ మాదిగ,జడ్చర్ల మండల అధ్యక్షులు యాదయ్య మాదిగ,సీనియర్ నాయకులు పెరుమాళ్ళ జంగయ్య,మల్లేపల్లి కృష్ణయ్య,శాంతయ్య,గువ్వల నర్సిములు,రామని రమేష్,రంగయ్య,శంకర్,శ్రీను,వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# విమాన ప్రమాదం చాలా దురదృష్టకరం, తీవ్ర దిగ్భ్రాంతిని గురిచేసింది...

**- వైద్య విద్యార్థుల మరణం దేశానికి తీరని లోటు...**
**- భారతదేశ మానవ అమూల్యమైన మేధా సంపదమును కోల్పోయాము..**



ఏటూరు నాగారం జూన్ 15, (నిజం చెపుతాం): గుజరాత్ రాష్ట్రంలో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో సుమారు 290 మంది దుర్మరణం చెందడం పట్ల యావత్ దేశం, ప్రపంచ దేశాలు దిగ్భ్రాంతికి గురైందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు విచారం వ్యక్తం చేశారు. హాస్టల్ మెస్ పై కూలడం వల్ల 50 మంది వైద్య విద్యార్థులు, 240 మంది ప్రయాణికులు మొత్తం 290 మంది ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోవడం మాటలకందని విషాదమని ఆయన అన్నారు. వైద్య విద్యార్థుల మరణం ఈ దేశానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారుమానవ మేధాశక్తిని ప్రపంచ జ్ఞానాన్ని మానవుని రూపంలో ఈ విమాన దుర్ఘటనలో కోల్పోయామని అన్నారు హాస్టల్లో భోజనం చేస్తున్న వైద్య విద్యార్థులు ఉన్న భవనం పై విమానం కుప్పకూలడంతో ప్రాణాలు కాపాడడానికి వైద్య వృత్తిని చదువుతున్న కాబోయే డాక్టర్లు ప్రాణాలు కోల్పోవడం చాలా దురదృష్టకరమని ఆయన అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఈ ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు ఆయన సంఘీభావం ప్రకటించారు. విమాన ప్రమాద దుర్ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షించే పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.మరణించిన వారికి %టాటా% కంపెనీ వారు ప్రకటించిన పారితోషకం నాకు %టాటా% కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చాతనైనంతవరకు ఆదు కోవడమే నా లక్ష్యం

**- విశ్రాంత ఉద్యోగి రామ్ సింగ్ నాయక్ వెల్లడి.**



గార్ల, జూన్ 15, నిజం న్యూస్: – గార్ల మండల పరిధి లోని పెద్ద కిష్టాపురం అతి పేద కుటుంబ అయినచెరుకుపల్లి లక్ష్మయ్య కుటుంబాన్ని అనారోగ్యంగా అనేక నెలలపాటు ఉంటూ ఆర్థిక స్థితిలో ఎనలేని ఇబ్బందులు పడుతున్న కుటుంబాన్ని ఓదార్చి పరిస్థితిని చూసి, చలించిపోయి మానవతా దృక్పథంతో విశ్రాంత ఇన్కమ్ టాక్స్ అధికారి, సోషల్, సామాజిక, భావాలు కలిగిన వ్యక్తి, నిక్కచ్చిగా, నిస్వార్థంతో, మాట్లాడే వ్యక్తి, నలుగురికి సహాయం చేయాలని నిత్యం ఉండే, ఆలోచించే వ్యక్తి, గంగావత్ రామ్ సింగ్ నాయక్ 15 వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని శ్రేణులు, స్థానిక పెద్దల సమక్షంలో కలిసి జూన్ 15, న అందజేశారు. ఆర్థిక సహకారాన్ని అందుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానిక గ్రామ పెద్దలు, రామ్ సింగ్ నాయక్ కు కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లవేళలా రామ్ సింగ్ నాయక్ కు రుణపడి ఆదుకొన్న కుటుంబీకులు ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి మధు, చిట్టి బాబు, గంగావత్ పడ్డీయ, భూక్య హరిప్రసాద్ నాయక్, గంగావత్ సతీష్ జి వెంకన్న, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు కొని రైతులు మోసపోవద్దు...

**- మండల ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు. సూరం సుధాకర్ రెడ్డి.**



బయ్యారం:జూన్.15.(నిజం చెపుతాం)వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతులు వ్యవసాయశాఖ లైసెన్స్ పొందిన డీలర్ నుండి విత్తనాలు కొనుగోలు చేయాలని, నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని, వ్యవసాయ అధికారుల సలహాల సూచనల మేరకు రైతులు మెలుకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని కాంగ్రెస్ నాయకులు,బయ్యారం మండల ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు సూరం సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ట్యాగ్ ఉన్న బస్తాలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు.విత్తన బస్తాపై, ప్యాకెట్లపై గడువు తేదీ,రకం పేరు,లాట్ నెంబర్లు చూసుకోవాలన్నారు.కొనుగోలు బిల్లుతోపాటు విత్తన రకం,గడువుతేదీ ఉండేలా డీలర్ సంతకంతో కూడిన రశీదు తీసుకోవాలని తెలిపారు.విత్తన కొనుగోళ్లలో రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డీలర్లు చెప్పే ఆఫర్లు, మాయమాటలను నమ్మి మోసపోవద్దని,విత్తనాలు పెట్టిన తరువాత కూడా రసీదులు,ఖాళీ ప్యాకెట్లు భద్రపరుచుకోవాలన్నారు.

# ముఖ్యమంత్రి రైతులతో ప్రత్యక్ష ప్రసారం...




మహబూబాబాద్ జూన్,15,టౌన్ రిపోర్టర్( నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లాలో గల మొత్తం 82 రైతు వేదికలలో 52 రైతు వేదికలకు మూడు దశలలో (మొదటి దశలో 2, రెండవ దశలో 14 , మూడో దశలో 36 )వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఏర్పాటు చేయబడ్డాయి. మూడో దశలో ఏర్పాటు చేయబడ్డ వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రారంభించి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ద్వారా రైతులతో ముచ్చటిస్తారు.ఇట్టి కార్యక్రమం 16.06.2025 నాడు సాయంత్రం 3 గంటలకు మహబూబాబాద్ జిల్లాలోని 52 వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు గల రైతువేదికలలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించబడును. ఇట్టి కార్యక్రమంలో గౌరవ ప్రజాప్రతినిధులు , అధిక సంఖ్యలో రైతు సోదరులు పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.

**ప్రత్యక్ష ప్రసారం నిర్వహించబడే రైతు వేదికల వివరాలు:**

మహబూబాబాద్ మండలంలో మహబూబాబాద్ రైతు వేదిక , జంగిలికొండ రైతు వేదిక, మల్యాల రైతు వేదిక కేసముద్రం మండలంలో కేసముద్రం, పెనుగొండ, ఉప్పరపల్లి రైతు వేదికలు బయ్యారం మండలంలో బయ్యారం ,కొత్తపేట, రామచంద్రపురం రైతు వేదికలు

గంగారం మండలంలో గంగారం , కోమట్ల గూడెం , మర్రిగూడెం రైతు వేదికలు గార్ల మండలంలో గార్ల ,ముల్కనూరు, పోచారం రైతువేదికలు గూడూరు మండలంలో భూపతి పేట ,బొద్దుగొండ , గూడూరు, రైతువేదికలలో కొత్తగూడ,మండలంలో కొత్తగూడ, పొగళ్లపల్లి , బత్తులపల్లి రైతువేదికల్లో నెల్లికుదురు మండలంలోలి నెల్లికుదురు , ఆలేరు , మునగల వీడు రైతువేదికలలోఇనుగుర్తి మండలంలి లో ఇనుగుర్తి , చిన్న ముప్పారం రైతువేదికలలో మరిపెడ మండలంలోలి గిరిపురం, చిల్లంచర్ల , ధర్మారం రైతు వేదికలలో తొర్రూరు మండలంలోలి తొర్రూర్, మాటేడు, నాంచారిమాధుర్, రైతువేదికలలడోర్నకల్ మండలంలోలి డోర్నకల్ , గొల్ల చర్ల , చిలుకోడు రైతు వేదికలలో సిరోలు మండలంలోలి మన్నెగూడెం , కాంపల్లి , తాళ్ల సంకిస రైతువేదికలలో కురవి మండలంలో కురవి , బలపాల , గుండ్రాతిమడుగు రైతు వేదికలు దంతాలపల్లి మండలంలోలి దంతాలపల్లి , కుమ్మరి కుంట్ల , పెద్ద ముప్పారం రైతు వేదికలుచిన్నగూడూరు మండలంలోలి ఉగ్గంపల్లి , జయ్యారం రైతు వేదికలు,పెద్ద వంగర మండలంలోలి పెద్దవంగర ,ఔతాపురం , చిట్యాల రైతు వేదికలు,నరసింహుల పేట మండలంలోలి నర్సింహులపేట్ పెద్దనాగారం,కౌసల్యదీవి పల్లి రైతు వేదికలు.

# కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య



జడ్చర్ల మే 15, (నిజం చెపుతాం) కుటుంబ కలహాలతో భవనం పైనుంచి దూకి మహిళా ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం ఉదయం జడ్చర్ల జరిగింది స్థానికులు తెలిపిన వివరాలు నేతాజీ చౌరస్తా సమీపంలో ఉండే అనూష 30 కుటుంబ కలహాల నేపథ్యంలో అద్దెకుంటున్న భవనం పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది మృతురాలికి ముగ్గురు కుమారులు ఉన్నారు ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# ధర్తీ ట్రైబల్స్ స్కీమును గ్రామాల అభివృద్ధి కొరకు ఉపయోగించుకుందాం

**- జోగురాం నాయక్ పిలుపు.**




గార్ల, జూన్ 15, నిజం న్యూస్: – భారత ప్రభుత్వంలోని 17 మంత్రిత్వ శాఖలు ద్వార 25 రకాలైన పథకాలు గురించి గిరిజన జాతుల వారికి మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ ద్వారా ధర్తీ జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అబియన్ అవగాహన కార్యక్రమంలో జూన్ 15 నుండి 30 తారీఖు వరకు బంజారా సేవాసమితి ద్వారా గిరిజనులకు అవగాహన సదస్సు గ్రామసభలు ఏర్పాటు చేయబడుతున్నాయని, అందులో భాగంగా జూన్ 15, ఆదివారం నాడు చిన్న బంజారా క్లస్టర్ లోని నాలుగు గ్రామాలు చిన్న బంజారా తండా, కేలోత్ తండా, సరిహద్దు తండా, కట్టుకుంట తండా, గ్రామ ప్రజలు జరిగిన గ్రామసభలో పాల్గొన్నారు. వాటి వలన గిరిజనులకు కలిగే ఉపయోగాలు గురించి బంజారా సేవా సంస్థ అధ్యక్షులు జోగ్రామ్ తేజావత్, సేన మేనేజర్ సేనా చిన్న బంజారా గ్రామ పెద్దలు బాలునాయక్, వివరించారు. ఈ పథకాలు అందరికీ అర్హులైన ప్రతి ఒక్కరికి గుర్తించి వారికి సహాయం చేయడానికి గ్రామ కమిటీ ఐదుగురు సభ్యులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంజారా శివ సమితి సభ్యులు మరియు చిన్న బంజారా క్లస్టర్ లోని గ్రామ ప్రజలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్త తహశీల్దార్ కార్యాలయం కోసం భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్

రామగుండం జూన్ 15, (నిజం న్యూస్)పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రజల కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధిలో మరో కీలక ఘట్టం ప్రారంభమైంది. దాదాపు రూ.1 కోటి వ్యయంతో.. నిర్మించబోయే తహశీల్దార్ కార్యాలయం కోసం ఆదివారం రోజున, ఘనంగా భూమి పూజ కార్యక్రమంనిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గ గౌరవ శాసన సభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ హాజరై భూమిపూజ చేశారు.వారితో పాటు, వారి సతీమణి మనాలి ఠాకూర్ ఉన్నారు.ఈ కార్యాలయం 7 విభాగాల గదులు, ఆధునిక సదుపాయాలు,ప్రజలకు సౌకర్యవంతమైన సేవలందించేందుకు అవసరమైన మౌలిక సౌకర్యాలతో.. నిర్మించనున్నారు.దీని నిర్మాణం పూర్తయ్యే తరువాత మండల స్థాయిలో ప్రజలకు తమ భూమి,రెవెన్యూ, పాస్బుక్,రెగ్యులర్ నమోదు,రిజిస్ట్రేషన్ వంటి ప్రభుత్వ సేవలు మరింత వేగవంతంగా, పారదర్శకంగా లభించే అవకాశం కలుగుతుంది.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మాట్లాడుతూ...పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం. ప్రతి మండల కేంద్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే నా కృషి.ఈ తహశీల్దార్ కార్యాలయం ద్వారా,ప్రజలకు తక్షణ సేవలు అందుబాటులోకి వస్తాయి.ఇది ప్రజాసేవకు,పారదర్శక పాలనకు మార్గదర్శకమవుతుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో.. పలువురు



ప్రజాప్రతినిధులు,స్థానిక అధికారులు,గ్రామ సర్పంచ్‌లు,రెవెన్యూ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు,రైతు సంఘాల ప్రతినిధులు, స్థానిక పెద్దలు, యువత,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రజలు హర్షాతిరేకాలతో ఎమ్మెల్యే గారికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రెవెన్యూ శాఖ అధికారులకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజల కోసం కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.పాలకుర్తి అభివృద్ధి పథంలో మరో ఘట్టం ఇది! ప్రజల భాగస్వామ్యంతో ఇది మరింత విజయవంతం అవుతుంది!

# ఇద్దరమ్మ ఇండ్ల అక్రమాలను అరికట్టాలి...

**- జడ్పీ చైర్పర్సన్ బడే నాగ జ్యోతి నార్లాపూర్ లో లబ్ధిదారులతో ర్యాలీ, ధర్నా**

తాడ్వాయి జూన్ 15:(నిజం చెపుతాం) ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ ములుగు జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ సర్కార్ అమలు చేసిన పథకాల పై ప్రజల పక్షాన నిలబడి భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఇటీవల కాలంలో అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో పూర్తిగా అనర్హులకే కేటాయించారని, నాగజ్యోతి మండిపడ్డారు. అసలైన లబ్ధిదారులను జాబితాలో చేర్చకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, డబ్బులు చెల్లించిన వారికే కట్టాపెట్టారని అధికారులు ప్రక్షాళన చేయాలని నాగజ్యోతి డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్ళ పథకం గ్రామాలలో నిరుపేదలకు అందించకుండా అనర్హులకే అందించారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓటర్లను మభ్యపెట్టి పథకాలలో అవకతవకలకు పాల్పడుతున్నారని జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోవింద్ నాయక్, రామసహాయం శ్రీనివాసరెడ్డిలు కాంగ్రెస్ పాలన పై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలు ఎన్నికల అసిస్టెంట్ల విడుదల చేసి ప్రజలను మభ్యపెడితే ఊరుకునేది లేదని అన్నారు.అమలు చేస్తున్న



పథకాలు అర్హులకు అందించకుండా ఎన్నికల స్టంట్ గా విడుదల చేసి ప్రజలను మభ్య పెడితే ఊరుకునేది లేదని ప్రభుత్వ పథకాలు అర్హులకు చెందకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దండగల మల్లయ్య, మాజీ ఎంపిటిసి కుక్కల శ్రీను, మాజీ సర్పంచ్లు గొంది శ్రీధర్, శివరాజ్, గుర్రం రామ సమ్మి రెడ్డి, మేదారం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ కాక లింగయ్య, అజ్మీర రతన్, మొక్క భాస్కర్ జీడి బాబు గోపాలపురం సతీష్, సుభాష్ రెడ్డి పత్తి గోపాల్ రెడ్డి కొమురయ్య ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.. ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

రామగుండం జూన్ 15, (నిజం న్యూస్)రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు,కార్పొరేషన్ పరిధిలోని ఎన్టిపిసి లోని పలు డివిజన్లోని అధ్యక్షులు,ఎన్టిపిసి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆసిఫ్ పాషా ఆధ్వర్యంలో.. ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర మంత్రిగా మొట్టమొదటిసారిగా గోదావరిఖనికి వచ్చిన, సందర్భంగా..ఎన్టిపిసి లోని పలు డివిజన్ లోని మహిళలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కార్పొరేషన్ కార్యాలయం అంబేద్కర్ విగ్రహం ముందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. మంత్రి లక్ష్మణ్ కుమార్ ను ఎన్ టి పి సి కి చెందిన డివిజన్ల అధ్యక్షులు శాలువాతో సన్మానించి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రెండవ డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముచ్చకుర్తి రమేష్ ,మూడోవ డివిజన్ అధ్యక్షులు లంబు కిషన్ రెడ్డి,ఈదునూరి మల్లేష్,



నాల్గవ డివిజన్ అధ్యక్షులు బొడిగె భరత్ గౌడ్,అధ్యక్షులు ఈదునూరి రవి,మెరుగు అభిషేక్ తో పాటు,పలు డివిజన్ లోని మహిళా అధ్యక్షులు. కార్యకర్తలు,రెండవ డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడలో ప్రతి మెడికల్ షాపు లైసెన్స్‌తోనే నడుస్తున్నవి...

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 15, (నిజం న్యూస్).మరిపెడ బంగ్లా పరిధిలోని ఔషధ దుకాణాలన్నీ నియమబద్ధంగా, నిబంధనలకు లోబడే నడుస్తున్నాయని మరిపెడ మెడికల్ అసోసియేషన్ స్థానిక రామాలయం ఆలయంలో జరిగిన సమావేశంలో స్పష్టం చేశారు. "చట్టం కళ్ళు గప్పి ఏ వ్యాపారం సాగదు" అన్నట్టుగా, మరిపెడలో లైసెన్సు లేని దుకాణాలు ఏవీ లేవని, ప్రతి షాపు కూడా అర్హత కలిగిన ఫార్మసిస్ట్, భాగస్వామి-యజమాని పర్యవేక్షణలోకొనసాగుతోందని వెల్లడించారు.ఈ దుకాణాలలో ఎటువంటి నిషేధిత ఔషధాల విక్రయాలు జరగడం లేదని, అలాగే ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎవరికీ మందులు ఇవ్వడం లేదని తెలిపారు. జనరిక్ మందులను నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు విక్రయించడం లేదని కూడా ధ్రువీకరించారు. ప్రతినెలా డ్రగ్ ఇన్స్పెక్టర్లు ప్రతి దుకాణాన్ని తనిఖీ చేస్తూ, ఏమైనా లోపాలు లేదా సరైన పత్రాలు లేకపోతే వారికి నోటీసులు జారీ చేసి, అవసరమైతే సస్పెండ్ చేస్తున్నారని ఆయన వివరించారు. గత



సంవత్సర కాలంగా మరిపెడ మండలంలో పదుల సంఖ్యలో ఔషధ తనిఖీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అంతేకాకుండా గత 15 రోజుల క్రితం కూడా మరిపెడలో ఐదు దుకాణాలను తనిఖీ చేసి, అన్ని దుకాణాలకు లైసెన్సులు ఉన్నాయని, డ్రగ్ కంట్రోల్ నిబంధనల ప్రకారమే ఉన్నాయని అన్నారు.

# మేడారంలో భక్తుల సందడి వనదేవతలకు ప్రత్యేక మొక్కులు

తాడ్వాయి జూన్15 (నిజం చెపుతాం ): %-% మేడారం సమ్మక్క సారలమ్మను దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్గఢ్ మహారాష్ట్ర నుంచి భక్తులు ప్రైవేట్ వాహనాల్లో తరలివచ్చారు. జంపన్న వాగు స్నాన ఘట్టాల వద్ద బ్యాటరీ వద్ద పుణ్య స్నానాల ఆచరించి కళ్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. అనంతరం గద్దెల వద్దకు చేరుకొని వనదేవతలకు ఇష్టమైన పసుపు కుంకుమ చీరె సారె ఒడి బియ్యం ఎత్తు బంగారం సమర్పించి. ప్రత్యేకముక్కులు చెల్లించారు. పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు, ఎండోమెంట్ అధికారులు దగ్గర ఉండి వనదేవతలకు సులభంగా దర్శనమయ్యే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించారు. భక్తులు మొక్కులు అనంతరం దగ్గరలోని అటవీ ప్రాంతానికి వెళ్లి



వంటావార్పు చేసుకుని విందు భోజనాలు ఆరగించారు. అనంతరం ఎవరి ఇళ్లల్లోకి వారు సురక్షితంగా వెళ్ళిపోయారు.

# భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు పట్టణ సమావేశం కార్యక్రమం...

హుజూర్ నగర్ జూన్ 15 నిజం చెపుతాం న్యూస్హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ అధ్యక్షతన పట్టణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా అధ్యక్షులు పట్టణ బిజెపి కమిటీని ప్రకటించడం జరిగింది. పట్టణ బిజెపి కమిటీ.ఉపాధ్యక్షులు: విజయ్ పైడిమర్రి, కొల్లోజు నాగేంద్ర చారి,జనరల్ సెక్రెటరీ: గుండా గోపి,కార్యదర్శులు: గుగులోతు రవి, చుక్కా హరీష్,కార్యవర్గ సభ్యులు యల్లావుల సోమరాజు, పంగా రమేష్, బైరు సతీష్, బల్వంత్ సింగ్, పులి నరసింహ, బత్తుల ఉపేందర్, గుండా నాగరాజు, కామళ్ళ వంశీ, అయిల సిసింద్రీ, రంగనాథ్ నియమించడం జరిగింది. ఈ కమిటీ తక్షణం అమల్లోకి వస్తుందని అధ్యక్షులు తెలిపారు. అలాగే ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ టౌన్ అధ్యక్షులు కొండా హరీష్ గౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి కార్యకర్త కూడా పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం కృషి చేయాలని అలాగే పార్టీ ఇచ్చినటువంటి భవిష్యత్తు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. అలాగే రాబోయేటువంటి మునిసిపల్



ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అన్ని వార్డ్ లలో పోటీ చేస్తుందని అలాగే రాష్ట్రంలో అధికార పార్టీ మరియు ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యాయని, అదే విధంగా భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే అని తెలిపారు. అందుకు ప్రతి ఒక్క కార్యకర్త కూడా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య సేవా స్ఫూర్తి సమస్త లోకానికి ఆదర్శం

**- ఆర్యవైశ్యులు అని రంగాల్లో అగ్రస్థానంలో నిలవాలి-**
**- ఆర్యవైశ్యులకు మంత్రి ఉత్తం నేను ఎంతో రుణపడి ఉంటాం-**
**- ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తా-**
**- గత 30 ఏళ్లుగా 5 దంపతులకు ఆర్యవైశ్యులతో అనుబంధం విడదీయలేనిది.**
**ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి-**
**- గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకార మహోత్సవం-**
**- జిల్లా నలుమూలల నుండి పోటెత్తిన ఆర్య వైశ్యులు-**

కోదాడ, జూన్ 15(నిజం చెపుతాం)ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం అన్నారు. ఆదివారం స్థానిక గుడు గుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత 30 ఏళ్లుగా మంత్రి ఉత్తం తోపాటు తనకు ఆర్యవైశ్య సంఘాలతో విడదీయని అనుబంధం ఉందని ఆత్మీయ భావాన్ని వ్యక్తం చేశారు. తమ ఇంటి ఆడబిడ్డగా తనను ఆదరిస్తున్నారని, ఆర్యవైశ్య సేవ స్ఫూర్తి సమస్త లోకానికి ఆదర్శమని కొనియాడారు. ఆర్యవైశ్యుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానన్నారు. ఏ సమస్య ఉన్న తనను నేరుగా కలవవచ్చునన్నారు. ఆర్యవైశ్య భవన నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. వాసవి మాత ఆశీర్వాదంతో అతి త్వరలో భవన నిర్మాణానికి పనులు ప్రారంభమవుతాయన్నారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్రంలోనే అత్యంత బలమైన సంఘం అన్నారు. సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం సామాజిక సేవ రంగంలో ఆదర్శవంతంగా నిలిచి రాష్ట్రంలో పేరుగాంచాలని, నూతన కార్యవర్గానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా మహిళా విభాగం మరింత చైతన్యవంతంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహాసభ పక్షాన ఎమ్మెల్యే ను ఘనంగా



సన్మానించారు. రాష్ట్ర మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కోదాడ వైశ్యులు రాజకీయ చైతన్యంలో అగ్రస్థానంలో ఉంటారని కొనియాడారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మాట్లాడుతూ పేద యువ వికాసం ద్వారా పేద ఆర్యవైశ్యులకు ఆర్థిక సహకారం అందిస్తానన్నారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. అనంతరం నూతన అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సోమనర్సయ్య, కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ తో పాటు కార్య వర్గానికి రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, మహిళా విభాగంలో ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలుగా గరినె ఉమామహేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా విజయలక్ష్మి, కోశాధికారిగా వెంకటలక్ష్మి తోపాటు కార్యవర్గాన్ని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉప్పల శారద, జిల్లా రాజకీయ విభాగ చైర్మన్ కక్కిరేని శ్రీనివాస్ మీడియా విభాగ చైర్మన్ వంగవీటి శ్రీనివాసరావు ఎన్నారై విభాగం చైర్మన్ ఇరుకుల చెన్నకేశవరావు వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నాగేశ్వరరావు లచే ఇరుకుల రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జిల్లా యువజన సంఘం అధ్యక్షులుగా బొమ్మిడి అశోక్, ప్రధాన కార్యదర్శిగా చల్ల అశోక్, కోశాధికారిగా స్వామి గణేష్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ భరత్ చంద్ర, ఇమ్మడి అనంత చక్రవర్తి, భరత్ ,సాయి, ప్రవీణ్ లచే రాష్ట్ర ఉపాధ్యక్షులు ఊరే లక్ష్మణ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ముఖ్య అతిథులను, నూతన కార్యవర్గ సభ్యులను, ఆర్యవైశ్య పెద్దలను ఘనంగా సన్మానించారు. కాగా జిల్లా ప్రమాణ స్వీకార మహోత్సవానికి జిల్లా వ్యాప్తంగా ఆర్యవైశ్యులు తరలివచ్చారు. సభా ప్రాంగణం ఆర్యవైశ్య సోదరులతో మహిళలతో సందడిగా మారింది. జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు మా శెట్టి అనంత రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, సంఘ నాయకులు అవోపా బాధ్యులు వాసవి క్లబ్ బాధ్యులు , జిల్లా లోని వివిధ మండలాల, గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ - వాసవి వనిత క్లబ్ లెజెండ్ వారి ఆధ్వర్యంలో వస్తువులు పంపిణీ కార్యక్రమం

హుజూర్ నగర్ జూన్ 15 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ లో దాన్ టు దస్తు ప్రోగ్రాం ఏర్పాటు జరిగినది ఈ కార్యక్రమానికి వరంగల్ నుండి చీఫ్ గెస్ట్ ఏ శ్రీనివాస్ మరియు సూర్యాపేట నుండి పివి లక్ష్మీనారాయణ కారు ఆర్ సి పై డిమరి సతీష్ గారు జెడ్ సి ఉప్పల రామ నరేష్ కార్యక్రమంలో1) వెల్కమ్ బోర్డు దాత ఉప్పల సత్యనారాయణ %G% బ్రదర్స్ ఏర్పాటు చేయడం జరిగింది 2) మాతృశ్రీ చారిటబుల్ ట్రస్ట్ సేవా సంస్థ అనాథ వృద్ధాశ్రమం దాత పోలిశెట్టి వెంకటేశ్వర్లు %G% రూప్సి రాణి హుజూర్నగర్ లో 50 కేజీ బియ్యము కూరగాయల పంపిణీ చేయడం జరిగింది 3) పాత బస్టాండ్ దగ్గర హుజూర్నగర్ లో చెప్పులు కుట్టేవారికి వారికి కిట్టు మరియు గొడుగులు ముగ్గురికి పంచడం జరిగింది 4) వాసవి సత్రంలో పిల్లలకి దాత ఊరే వెంకయ్య %G% ఇందిరా గారు 250 లాంగ్ నోట్స్ బుక్స్ ఇవ్వడం జరిగినది తదుపరి భరతనాట్య కోలాటం మీటింగ్ చేయడం ఏర్పాటు చేయటం జరిగినది 5) మట్టపల్లి గ్రామంలో నాలుగు గరుకు స్తంభాలు ఏర్పాటు చేయడం జరిగింది. తదుపరి ప్రసాదాలు పంచడం 6) రైతుకు సత్యనారాయణ రెడ్డి గారికి సన్మానం చేయడం జరిగినది %G% మిట్టీ ఆర్మీ వెంకటరమణ కి సన్మానం చేయడం జరిగినదిఈ కార్యక్రమానికి హాజరైన వారు వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు ( కొండలు) కోశాధికారి ఉప్పల



వెంకటేశ్వర్లు వాసవి క్లబ్ అధ్యక్షురాలు పోలిశెట్టి రూప్సి రాణి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి తిపిరిశెట్టి ప్రవళిక హరీష్ మరియు కోశాధికారి కొండా లీల గెల్లి విద్యాసాగర్ వంగవీటి లోకేష్ఉప్పలంచ సతీష్ బూరుగు శ్రీనివాసరావు గుడిపాటి ప్రవీణ్ స్వామి గోపి మా శెట్టి చిరంజీవి పెండ్యాల నాని దోర్నాల దయాకర్ దాస నాగేశ్వరరావు పేరూరి అశోక్ చేపూరి లక్ష్మణ్ (మహేష్ వీడియో) ఉప్పల రమేష్ (శ్రీ రాఘవేంద్ర సూపర్ మార్కెట్ ) అరేటి వెంకటలక్ష్మి చిలంచర్ల గీత ఆనంద్ కరాలపాటి ఈశ్వరమ్మ వీరవల్లి పద్మావతి పబ్బ గీత పబ్బ ప్రవంతి సోమిశెట్టి ప్రవంతి చేపూరి పావని చల్లా నిత్యశ్రీ రాజేశ్వరి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కేసుల పరిష్కారానికి లోక్ దాలత్ చక్కని మార్గం



కోదాడ, జూన్ 15(నిజం చెపుతాం) కోదాడ దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కటి మార్గమని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. శనివారం కోదాడ కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. లోక్ అదాలత్ తో కక్షిదారులకు డబ్బు,సమయం ఆదా అవుతాయి అన్నారు.రాజీ మార్గమే రాజ మార్గమని కక్షలు, పట్టింపులకు పోయి కక్షి దారులు నష్ట పోవద్దని సూచించారు. ఈ సందర్భంగా సివిల్, క్రిమినల్ కేసులతోపాటు రాజీ పడదగిన అన్ని కేసులు పరిష్కారం చేసారు. కోదాడలోని అన్ని కోర్టులలో క్రిమినల్ కేసులు 354, సివిల్ కేసులు 5, నేరం ఒప్పుకున్న కేసులు 45, బ్యాంక్ కేసులు 65 ద్వారా 56లక్షలు రూపాయలు ,జరిమాన ద్వారా 1లక్ష 90వేల రూపాయలు,%ూజ% కేసులు 764 ద్వారా 25వేల రూపాయలు వసూలు అయినట్లు తెలిపారు. ఇలా వివిధ రకాల కేసులు మొత్తం1233 కేసులు ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ , బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కోడూరు వెంకటేశ్వరరావు,యడ్లపల్లి వెంకటేశ్వర్లు, హుస్సేన్, కానుగు మురళి,ఏ పీ పీ సిలివేరు వెంకటేశ్వర్లు, లోక్ అదాలత్ సభ్యులు అర్వపల్లి పవన్ కుమార్, ఆవుల మల్లికార్జున రావు, సామ నవీన్ కుమార్, గంధం కోదండపాణి, న్యాయవాదులు తమ్మినేని హనుమంత రావు, గట్ల నరసింహారావు, ఈదుల కృష్ణయ్య,%వీూ% శాస్త్రీ, దావీదు,బెల్లంకొండ గోవర్ధన్, శ్రీదేవి, %ూఖ% రహీం, హేమలత,మంద వెంకటేశ్వర్లు, రియాజ్, పాషా,నాగుల్ మీరా,వివిధ బ్యాంక్ ల మేనేజర్లు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటు మృతునికి ఆర్థిక సహాయం...

## - కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురజాల గోపి ఆధ్వర్యంలో 10000 రూపాయలు అందజేత



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జూన్ 15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రేగుల గండి గ్రామానికి చెందిన కుంజ జగన్ పొలం పనుల్లో నిమగ్నమై ఉన్న క్రమంలో శనివారం రోజు అకస్మాత్తుగా పిడుగు పడటంతో మృత్యువాత పడ్డాడు, ఈ విషయంపై స్పందించిన కేంద్ర మాజీ మంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ఆదేశాల మేరకు స్థానికంగా సహాయ రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా పార్టీ నాయకులు గురజాల గోపి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు 10000 రూపాయలు నగదును రేణుక అక్షర మహిళా మండలి కమిటీ ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండల అధ్యక్షురాలు పూనెం సరోజ, సౌజన్య, షబానా, శ్యామల, రేణుక, రమణ మరియు మైనారిటీ అధ్యక్షులు నృద్దిన్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి షరీఫ్ పార్టీ కార్యకర్తలు స్థానికులు సహాయ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గీతా కార్మికుడు పంజాల సోమయ్య మృతి...



తుంగతుర్తి జూన్ 15 నిజం చెపుతాం గానుగుబండ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు గీత కార్మికుడు పంజాలసోమయ్య తాటిచెట్టు పైనుండి గత కొద్ది రోజుల క్రితం జారీపడి ఉస్మానియా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. ఆయన పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన తుంగతుర్తి మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య. గుండాగానిరాములుగౌడ్. గుండాగానిదుర్గయ్య. తునికి సాయిలు. గోపగాని శ్రీను. గోపగానీవెంకన్న, గ్రామస్తులు పాల్గొన్నారు

# -అధికారం ఉంటేనే అభిమానమా..?





## -ఘనంగాభట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

చర్ల జూన్ 15 (నిజం చెపుతాం) అధికారం ఉంటేనే నాయకులు కార్యకర్తలు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుతారా.. చర్ల లో ఉపముఖ్యమంత్రి,ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు ఎప్పుడు ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిగింది. ఎప్పుడు లేని విధంగా మల్లు బట్టి విక్రమార్క జన్మదిన శుభాకాంక్షలతో భారీగా పెక్సీలు వెలిశాయి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు స్వీట్లు పంపిణీ చేసి నాయకులు కార్యకర్తలు నృత్యాలు చేశారు. ఇప్పటివరకు ఎన్నడు లేని విధంగా ఈ జన్మదిన వేడుకలు జరుపు కోవడం మండలంలో చర్చనీయాంశమైంది.నాయకులు అధికారంలో ఉంటేనే వారి అనుచరులు జన్మదిన వేడుకలు జరుపుకుంటారా అని చర్చించుకుంటున్నారు. ఒక వర్గం సంబరాలు జరుపుకుంటే మరో వర్గం మాత్రం కార్యాలయం వైపు తొంగికూడా చూడలేదు. మాజీ ఎమ్మెల్యే అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ పొదెం వీరయ్య వర్గీయులు ఈ సంబరాల్లో పాల్గొనగా ప్రస్తుత ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు వర్గం నాయకులు సంబరాల్లో ఎక్కడ కనిపించకపోవడం గమనార్హం. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు చర్ల మండలంలో భారీగా అభిమానులు, అనుచరగణం ఉన్నప్పటికీ గతంలో ఎప్పుడూ ఆయన పుట్టినరోజు వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం..... భట్టి విక్రమార్క ఉప ముఖ్యమంత్రి కావడంతో ఆయన దృష్టిలో పడాలని స్థానిక నాయకులు ఇంత హడావిడి చేసారని వినికిడి.

# మర మగ్గాల కార్మికులకు నేతన్న పొదుపు పథకము (త్రిఫ్ట్ ఫండ్) దరఖాస్తుల కొరకు ఆహ్వానం

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 15 (నిజం చెపుతాం) తెలంగాణ ప్రభుత్వము మర మగ్గాల కార్మికులకు నేతన్న పొదుపు పథకము (త్రిఫ్ట్ ఫండ్) పునః ప్రారంభము చేసి నూతన మార్గదర్శకములు విడుదల చేసినట్లు చేనేత జౌళి శాఖా సహాయ సంచాలకులు డి. బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకము యొక్క గడువు (24) నెలలుగా నిర్ణయించారన్నారు. మర మగ్గాల కార్మికులు మరియు అనుబంధ కార్మికుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు.దరఖాస్తు దారుడు తమ దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ కాపీ, ఆర్ డి-1 ఆర్ డి-2 దరఖాస్తు ఫారములు మరియు (4) పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతచేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 19 వరకు అవకాశం ఉందని తెలిపారు.దరఖాస్తు చేసుకొనుటకు ఈ క్రింద అర్హతలు కలిగి ఉండాలన్నారు. మర మగ్గాల కార్మికులు మరియు అనుబంధమైన పనులు చేయువారు అర్హులు (డ్రైయింగ్/ డిజైనింగ్/వార్పింగ్/ వైండింగ్) 18 సంవత్సరాలు నిండి ఉండాలని, కనీసం 50% వార్షిక ఆదాయం చేనేత వృత్తి ద్వారా పొంది ఉండాలన్నారు. మగ్గము యొక్క జియో టాగ్ నెంబర్ను కలిగి ఉండాలని పేర్కొన్నారు.ఈ పథకము యొక్క అమలు విధానము మరమగ్గాల కార్మికులు ఏ జాతీయ బ్యాంకులో తన యొక్క అకౌంట్ ను కలిగియున్నాడో అదే బ్యాంకులోనే కార్మికుడు మరియు సహాయ సంచాలకుల పేరు మీద ఉమ్మడిగా రెండు అకౌంట్లు అనగా ఆర్ డి-1, ఆర్ డి-2లను తెరవాలని తెలిపారు. కార్మికుని యొక్క వేతనములోని (8%) మొత్తమును చేనేత కార్మికుడు యొక్క ఆర్ డి-1 అకౌంట్ లో ప్రతి నెల 15వ తేది లోగా జమచేసినచో ప్రభుత్వం వారు (8%) వాటాను ఆర్ డి-2 అకౌంట్ లో జమచేయుటకు ఒప్పందము చేసుకోవాలని తెలిపారు.

# మండల టాపర్లకు ప్రతిభ అవార్డుల అందజేత



తలమడుగు జూన్ 15( నిజం చెపుతాం ప్రతినిధి ): ఏకలవ్య ఫౌండేషన్ విద్యా వాహిని ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతు పదవ తరగతి మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేయ్యడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఏకలవ్య ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల నైపుణ్యాలను గుర్తించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని ప్రతి నెల పోటీలు నిర్వహిస్తూ విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు పెంపొందేలా చేయడం ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయడం అభినందనీయం అని పట్టుదల తో చదివితే మంచి మార్కులు రావడం సులభమే అని భవిష్యత్తులో చేరుకోబోయే గమ్యాలను నిర్దేశించుకొని వాటికీ అనుగుణంగా చదువు ను ఇష్టం తో చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది అలాగే తల్లి తండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసిన వారు అవ్వాలని సూచించారు అనంతరం తలమడుగు మండల టాపర్ మెస్రం కళ్యాణి నీ జిల్లా విద్యాధికారి మరియు ఏకలవ్య ఫౌండేషన్ వైస్ చైర్మెన్ ఆత్మీయంగా సత్కరించారు అలాగే ఇతర మండల టాపర్లు గా నిలిచినా విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందించి వారి తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులను సన్మానించారు ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ మీర్ కుమార్ పరియల్ జీ డైట్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ కిరణ్ డీసీఈబీ కన్వీనర్ గజేందర్ ట్రస్టీ దిగంబర్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ ప్రశాంత్ సామాజిక కార్యకర్త బొంపెల్లి హన్మండ్లుఏకలవ్య ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




బుగ్గారం , జూన్ 15( నిజం చెపుతాం ). 1992-93 10వ తరగతి మిత్రుల పూర్వ సమ్మేళనం ఈరోజు బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించుకోవడం జరిగింది. దీనిలో అప్పటి విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయుల యొక్క విద్య బోధనలు గుర్తు చేసుకున్నారు అలాగే అప్పుడు పాఠశాలలో గడిపినటువంటి పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తూ అందరూ సంతోషంగా గడిపారు మరియు ఉపాధ్యాయులు కూడా మాట్లాడుతూ అప్పుడు వారు చెప్పినటువంటి విద్యాబోధనలను మరియు విద్యార్థుల యొక్క ప్రవర్తనలను గుర్తు చేశారు. అలాగే వారి దగ్గర విద్యాబోధనలు చేసి ఉన్నత స్థితిలో ఉన్నటువంటి విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. తదుపరి విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు

# ఇద్దరు పిల్లల నిబంధనను తొలగించాలి

## - నేతకాని మహార్ కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు - గవ్వల శ్రీకాంత్



జన్నారం , జూన్ 15 , (నిజం చెపుతాం న్యూస్): తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఇద్దరు పిల్లల కన్న ఎక్కువగా ఉంటే స్థానిక ఎన్నికలలో పాల్గొనరాదని ఉన్న నిబంధనలను మంత్రి వర్గ సమావేశం లో చర్చించి భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని తొలగించాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నేతకాని మహార్ కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ టివి వైఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ ప్రభుత్వాన్ని కోరారు. గతంలో చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు ఎస్సీలు ఎస్టీలు మైనార్టీలు బీసీలు వారి వెంట లేరని గమనించి ఇద్దరు పిల్లలుంటే స్థానిక ఎన్నికల్లో పోటీ చేయరాదని నిబంధనలు తీసుకొచ్చి అనేకమంది పోటీ చేయకుండా చేశారు. ఇప్పుడు దేశంలో జనాభా ప్రతిపాదన జనాభా ప్రతిపాదికన పార్లమెంటు స్థానాలను పెంచుతామని బిజెపి ప్రభుత్వం చెపుతున్న తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు గతంలో ఇద్దరు కన్న ఎక్కువగా పిల్లలుంటే పోటీ చేయరాదని నిబంధనలు పెట్టినోడే ఈరోజు ఆ నిబంధనలను తొలగించింది కానీ తెలంగాణలో ఉన్న చంద్రబాబు నాయుడు ఏజెంట్ రేవంత్ రెడ్డి మాత్రం తొలగించడం లేదు కాబట్టి ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంత్రి వర్గం ఆలోచించి ఇద్దరు పిల్లల నిబంధనను తొలగించాలని కోరారు. లేని ఎడల రాష్ట్రంలో ఉన్న ఇద్దరు పిల్లల కన్న ఎక్కువగా ఉన్న కుటుంబాలు వారి బంధువులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు . హైదరాబాద్ లో గల వీరి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ వీరి వెంట రాష్ట్ర నాయకులు సుంకరి శ్రీనివాస్, పవర్ తిరుపతి తీగల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లబ్ధి - బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్



ఇచ్చోడ సోనాల జూన్ 15,(నిజం చెపుతాం న్యూస్ టుడే) సోనాల మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లబ్ధి చేకూరుతుందని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పేర్కొన్నారు. ఆదివారం, సోనాల మండల కేంద్రంలోని రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. లబ్ధిదారులకు సజావుగా బియ్యం పంపిణీ చేస్తున్నారా లేదా అని పరిశీలన జరిపారు. రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి నిరుపేదకు లాభం చేకూర్చే విధంగా సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు.రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు.ఈ సన్న బియ్యాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని ఆడే గజేందర్ కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుంటాల జలపాతం అభివృద్ధి ప్రతిఫదనాలు ఎంపీ గోడం నగేష్



నేరడీగొండ జూన్15,(నిజం చెపుతాం న్యూస్ టుడే) నేరడిగొండ మండల కేంద్రంలోని కుంటల జలపాతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి సెంటర్ గవర్నమెంట్ రూపాయలు 34 కోట్లతో కేంద్రానికి ప్రతి పాదానలు పంపినట్టు ఎంపీ గోడెం నగేష్ తెలిపారు. ఆదివారం కుంటాల జలపాతం పరిసర ప్రాంతాన్ని ఎంపీ పరిశీలించారు. రాష్ట్రంలోని ప్రాముఖ్యత కలిగిన జలపాతం అని అభివృద్ధి చేస్తామని ఎంపీ అన్నారు. బిజెపి నాయకులు రాజు, దేవేందర్, తులసిరా%శీ%, నారాయణ ,తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి...

ఇచ్చోడ జూన్ 15,(నిజం చెపుతాం న్యూస్ టుడే) ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటాలని బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు రమేష్, బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ జంగుబాబు పిలుపునిచ్చారు. ఇచ్చోడ బిఎస్పి పార్టీకార్యాలయంలోనాయకులతో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్యటించి, మన బీఎస్పీ పార్టీ బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోశెట్టి ,జంగు ,సృజన్ ,ప్రదీప్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో బోనాల పండగ...

తలమడుగు జూన్ 15( నిజం చెపుతాం ప్రతినిధి ): ఖోడదు గ్రామం లో గల గ్రామ దేవత పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు అంగరంగ వైభావంగా బోనాల పండగ నిర్వహించారు ఊరు ఊరంతా ఏకమై ఒక్కటిగా కలసి ఉల్లాసంగా ఉత్సాహం గడిపారు బోనాలతో మహిళలు గ్రామం లో శోభయాత్ర నిర్వహించరు ఈ సందర్బంగా శివసత్తుల విన్యాసాలు అందరి చూపును ఆకట్టుకున్నాయి ప్రతి ఏటా జూన్ మాసం లో అమ్మవారికి బోనాలు సమర్పించడం జరుగుతుంది అని పడి పంటలు సమృద్ధి గా పండాలని ఇంటిల్లి పాది ఆరోగ్యం ఉండాలని వేడుకోవడం జరుగుతుంది అని గ్రామస్తులు తెలిపారు

# ఇందిరమ్మ ఇండ్లు సకాలంలో పూర్తి చేయాలి....


**- సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఆర్కంటి యాదయ్య..**



మాడ్గుల జూన్ 15 (నిజం చెపుతాం):ఇందిరమ్మ ఇండ్లు సకాలంలో అధికారుల సూచనలు పాటిస్తూ నిర్మించుకొని బిల్లులు పొందాలని దిల్ వార్ ఖాన్ పల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఆర్కంటి యాదయ్య అన్నారు.ఈ మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఆదివారం ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు శంకుస్థాపన చేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రంగయ్య,బావాజీ రాములును అనారోగ్యంతో బాధపడుతున్న విషయం కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు గాదే మోని దళపతి గౌడ్ తెలుసుకొని వారిని పరామర్శించి వ్యక్తిగతంగా రంగయ్యకు10వేల రూపాయలు,బావాజీ రాములకు 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశాడని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్కంటి యాదయ్య చెప్పారు.ఈ కార్యక్రమంలో పాలకూర్ల శ్రీను గౌడ్,బొడ్డు యాదయ్య,బొడ్డు శంకర్,గోవర్ధన్, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, పార్టీ అభిమానులు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అధునాతన గ్రంథాలయ నిర్మాణం కోసం స్థలాన్ని కొనుగోలు చేసిన సూదినిపద్మా రెడ్డి

**- హర్షం వ్యక్తం చేస్తున్న విద్యావంతులు,యువత...**




మాడ్గుల జూన్ 15 (నిజం చెపుతాం):మండల కేంద్రమైన మాడ్గుల గ్రామంలో ప్రస్తుతం ఉన్న గ్రంథాలయం పక్కనే ఉన్న స్థలాన్ని మాడ్గుల గ్రామానికి చెందిన అభ్యుదయ ఫౌండేషన్ చైర్మన్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మామ సూదిని పద్మా రెడ్డి కొనుగోలు చేసి గ్రంథాలయ శాఖకు అప్పజెప్పడం వల్ల అధునాతన గ్రంథాలయ ఏర్పాటుకు దారులు పడడం పట్ల విద్యావంతులు,యువత, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అధునాతన గ్రంథాలయం నిర్మాణానికి స్థలం లేకపోవడంతో హనుమాన్ దేవాలయం సమీపంలో ఉన్న పాత గ్రంథాలయానికి సూదిని పట్టాభి రామిరెడ్డి స్థలం ఆనుకొని ఉండడంతో నేరుగా సూదిని పద్మా రెడ్డి ఆయనతో,ఆయన కుమారులు ఫ్యాక్స్ చైర్మన్ తిరుమల్ రెడ్డి,యాదిరెడ్డిలతో మాట్లాడి 8 లక్షల రూపాయలకు కొనుగోలు చేసి గ్రంథాలయ సంస్థకు అప్పజెప్పారు.స్థల సేకరణకు ముందు నుండి కృషి చేసి స్థలాన్ని కొనుగోలు చేసిన సూదిని పద్మా రెడ్డి కి అందుకు సహకారం అందించిన సూదిని మనోహర్ రెడ్డి,మాజీ ఎంపీపీ సూదిని రామ్ రెడ్డిలకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.సేకరించిన స్థలంలో అధునాతన గ్రంథాల నిర్మాణానికి నిధులను త్వరు తగిన మంజూరు చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని మేధావులు విద్యావంతులు కోరారు. ఈ సందర్భంగా అభ్యుదయ ఫౌండేషన్ చైర్మన్ సూదిని పద్మారెడ్డినిహొమాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య,రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్, ఆర్ఎంపి డాక్టర్ అన్నేపాక విజయ్, గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

# కర్రె వెంకటయ్య అక్రమ అరెస్టుపై రాజపేట లో బీఆర్ఎస్ నిరసన...



రాజపేట,జూన్15 (నిజంచెపుతాం)బీఆర్ఎస్ యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య అక్రమ అరెస్టును నిరసిస్తూ, ఆదివారం రాజపేట మండల కేంద్రం గాంధీ చౌరస్తా వద్ద రాజపేట మండలం పార్టీ అధ్యక్షుడు తిరుమలేష్ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేద బడుగు బలహీన వర్గాలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని,అభివృద్ధి పై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. అతి తక్కువ కాలంలో ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్న ఏకైక ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్య చరిత్రలో నిలిచిపోతాడని ఎద్దేవా చేశారు . ఎమ్మెల్యే ఇంట్లో పని చేసే గంధమల్ల రవి ఆత్మహత్య పై ఆలేరు ప్రజలకు నా అనుమానాలు నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిద వీరేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, గోపాల్ రెడ్డి,మండల సెక్రటరీ జనరల్ భాస్కర్ గౌడ్,పల్లె సంతోష్ గౌడ్,కర్ణాకర్ రెడ్డి,బొంగోని ఉప్పలయ్య గౌడ్,నాగిర్తి జనార్ధన్ రెడ్డి,గజ్జల రాజు, మోత్కుపల్లి బాలకృష్ణ,ఎమ్మ భాస్కర్,బొడ్డు భాస్కర్, వరిమడ్ల బాలకృష్ణ, పిట్టల వెంకట్, గోరంట్ల సాయి, ఎర్రగుంట కిషన్,దేవలా నాయక్, ఉల్లి రమేష్, ఆకుల శ్రీశైలం, ఎర్రగుంట కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కల్టెక్టర్ కి శుభాకాంక్షలు తెలియజెసిన కాంగ్రెస్ నేతలు

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్15, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నేటికి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన త%శీ%గలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ (టోని)తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గద్ద%శీ% మధుకర్ (చోటు), సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పొన్నాల పరశురాములు, ఆరేపల్లి బాలు, ముస్తాబాద్ మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు గుగ్గిల భరత్ గౌడ్ తదితర నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# బ్రమ్మకుమారి సమాజం మోసాలు పై హిందూ సమ్మేళనం ని పోలీసులు పర్మిషన్ లేదని అడ్డుకున్నారు




సోమాజిగూడ, జూన్ 15(నిజం చెప్తాం), ఆదివారం రోజు నిరాకార శివ పరమాత్మ ఆధ్యాత్మిక విద్యాలయం ఆధ్వర్యంలో, హిందూ సంఘాల సమ్మేళనం పద్మారావు నగర్, ఎస్ఎస్ గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో ఆధ్వర్యంలో మీటింగ్ పెట్టుకున్నాము.
కానీ “పద్మారావు నగర్ పరిధిలోనీ %లూ%” పోలీసులు పర్మిషన్ లేదని మరియు బ్రమ్మకుమారి సంఘము వారు అడ్డు చెప్పారని పోలీసులు క్యాన్సిల్ చేశారు. దీనిమీద ఈ రోజు ప్రెస్ మీటింగ్ పెట్టాము.బ్రమ్మకుమారి సంఘము మోసాలకు పాల్పడుతుంది.. వీరంతా భాదితులు, మంజుల, నిరాకార శివ పరమాత్మ ఆధ్యాత్మిక విద్యాలయం (ప్రెసిడెంట్ అండ్ వ్యవస్థాపకులు) . నేను వాలంటీర్ రిటైర్మెంట్ తీసుకున్న %ంఎఅ% ఉద్యగురాలుని. ప్రస్తుతం భారతం, రామాయణం ప్రాక్టికల్ లైఫ్ లో ఉండాలని నిరాకార శివ పరమాత్మ ఆధ్యాత్మిక విద్యాలయం స్థాపించి కృషి చేస్తున్నాను..నేను %ంఎఅ% లో పని చేస్తున్నప్పుడు కూడా బ్రమ్మకుమారి సమాజం వారు,జేసీ ప్రభాకర్ రెడ్డి గారిపై ఒక కేసు బుక్ అయితే వెనక్కి తీసుకోవాలి అన్ని గట్టిగ చెప్పారు.ఆ కేసు తాడిపత్రి కోర్ట్ లో ఇంకా నడుస్తుంది. ప్రసాదం లో విషం పెట్టి చంపాలి అని చూసారు. జ్ఞానం కోసం అని బ్రమ్మకుమారి లో జాయిన్ అయితే భర్త ని అన్న అని పిలవమని చెప్తున్నారు.భార్యను అక్క లేదా చెల్లి అన్ని పిలవమంటున్నారు. పుట్టే పిల్లలను ఏమని పిలవాలి, భార్య, భర్తలు బ్రమ్మచర్యం పాటించాలి అని చెప్తున్నారు. బ్రమ్మ కుమారి సమాజం ముసుగులో బొట్టు పెట్టు కోవద్దని చెబుతున్నారు.ఆస్తులు రాయించుకుంటున్నారు.మాట్లాడితే కేసులు పెట్టుతున్నారు.హిందువులు మధ్య చిచ్చు పెడుతున్నారు.పుట్టిన పిల్లలను చదువులు ఆపించి బ్రమ్మకుమారి సమాజం సేవలో జాయిన్ చేయమని బలవంతం చేస్తున్నారు, భర్తకు విడాకులు ఇచ్చి, సగం ఆస్తిని బ్రమ్మకుమారి సమాజం కు రాయమని అడిగారు.అంకిత మాట్లాడుతూ : వస్తువుల రూపేనా, ధన రూపంలో కానుకలు, ఆస్తులు ను ఇవ్వమని అడిగారు..వారి చర్యలను ప్రజలు గమనించి బ్రమ్మకుమారి సమాజం ను దూరం పెట్టండి.. ఈ కార్యక్రమంలో మంజుల, ప్రెసిడెంట్ అండ్ వ్యవస్థాపకులు, నిరాకార శివ పరమాత్మ ఆధ్యాత్మిక విద్యాలయం.శబరి వెంకట్ రెడ్డి , శ్రీరామ్,కామారెడ్డి, అంకిత,వరలక్ష్మి పాల్గొన్నారు

# దేశానికీ రోల్ మోడల్ నిలిచినా రాహుల్ గాంధీ ఆలోచనలే మనకు స్ఫూర్తి...

**- డీసీసీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ**



సంస్థాన్ నారాయణపురం,జూన్15,(నిజం చెపుతాం):రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా మెజారిటీ స్థానాలలో సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పీటీసీ గెలుపొందటానికి ప్రతి కార్యకర్త కృషి అవసరం అని డీసీసీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ అన్నారు.సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మండల పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీకి క్యాడరే బలం బలగం అన్నారు.మునుగోడు అభిరుద్దికి అన్ని విధాలుగా నిరంతరం అహర్నిశలు కృషి చేస్తున్న మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,నాయకత్వంలో నాయకులు,కార్యకర్తలు ఐక్యమత్యంతో ముందుకు నడువాలని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రము సంక్షేమం,అభిరుద్దిలో ప్రగతి బాటలో నడుస్తుందని అన్నారు.పారిశ్రామికంగా అభిరుద్ది కి పెట్టుబడుల రాబట్టి యువతకు ఉద్యోగం ఉపాధి అవకాశాలు మెరుగు పరిచడమే కాకుండా రాష్ట్ర ఆర్థిక అభిరుద్ది జరుగుతుందన్నారు.మారుతున్న సమాజంలో వెనుకబడిన మహిళలలో ఆర్థిక సాధికారత సాధించేందుకు ప్రణాళికలు రూపాకల్పనా చేస్తుందని,యువతలో దాగివునా శక్తి సమర్థ్యలకు,నైపుణ్యలకు తగ్గట్లుగా ప్రోత్సహం చేస్తున్నారన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా 2లక్షల రైతు రుణమాఫీ,మహిళకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూ.లకే వంట గ్యాస్ సబ్సిడీ,రాజీవ్ యువ వికాసం, 5లక్షల రూ.లతో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు,పేదల గృహ లకు గృహజ్యోతి ఫథకం కింద 200 యూనిట్ల కరెంట్ బిల్లుల మాఫీ,రేషన్ దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణి,రూ.10 లక్షల తో ఆరోగ్య శ్రీ పథకం,పంపిణి అందిస్తూ ఒక్కొకటిగా అమలు చేస్తూన్నా ఘనత సీఎం రేవంత్ రెడ్డి ది,మంత్రులదని అన్నారు.ఈ పథకాలలో టెక్నీకల్ ప్రాబ్లంతో రాణి ప్రజలు సంబంధిత ఆఫీసుల లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.రాబోయే రోజులల్లో కొత్త రేషన్ కార్డులు,మహిళకు మహాలక్ష్మి పథకం,అందించడం తోపాటుగా రైతు భరోసా నిధులు విడుదల చేయుటకు అధికార యంత్రంగం నిమగ్నమైందని అన్నారు. సీఎం రేవంతరెడ్డి పాలనలో అమలు చేస్తున్న ప్రజాదరణ పొందిన పథకాలపై విపక్షాలు విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు.పార్టీ గెలుపు కొరకు కష్టపడ్డా కార్యకర్తలకు నాయకులకు,మంచి గుర్తింపు పొందుతరాని అన్నారు.ఈ సమావేశంలో డీసీసీ కార్యదర్శిలు నోముల మాధవరెడ్డి,ఏపూరి సతీష్,మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కరెంటోతు శ్రీనివాస్ కురిమిద్ద గోపాల్ బాత్కా శేఖర్ యాదవ్,జక్కల యాదయ్య బొల్లేపల్లి బిక్షం గౌడ్,రాస మల్ల గాలయ్య మహేశ్వరం విగ్నేష్,యువజన కాంగ్రెస్ నాతి లక్ష్మణ్ గౌడ్,ఎర్రోళ్ల లింగస్వామి,మందుగుల రామ్మూర్తి,తదితరులు,పాల్గొన్నారు.

# కర్రె వెంకటయ్య ఆమరణ నిరాహార దీక్ష భగ్నం








**- మల్లాపురంలో తీవ్ర ఉద్రిక్తత నిరాహార దీక్షకు అనుమతి లేదన్న పోలీసులు**
**- కేసు నమోదు పోలీస్ స్టేషన్ కు తరలింపు**
**-స్పష్టమైన హామీ వచ్చేవరకు దీక్ష కొనసాగిస్తా వెంకటయ్య**

యాదగిరిగుట్ట,జూన్15 (నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంజూరైన మెడికల్ కాలేజ్ ని వేరే ప్రాంతానికి తరలించకుండా ఇక్కడే ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఆదివారం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఆమరణ నిరాహార దీక్షకు అనుమతి లేదని పోలీసులు దీక్షను భగ్నం చేశారు. ఏసీపీ శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో సీఐలు భాస్కర్, శంకర్ గౌడ్,కొండలరావు, ఎస్సైలు, సుమారు 50 మంది పోలీసులు, మహిళా పోలీసులతో కలసి దీక్ష శిబిరానికి వచ్చి వెంకటయ్యను అరెస్టు చేసి వలిగొండ పోలీస్ స్టేషన్ కు మిగతా వారిని రామన్నపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు.టెంటు, డీజే బాక్సులు తొలగించారు.వెంకటయ్యతో పాటు దీక్షలో కూర్చున్న నాయకులను అరెస్టు చేసి తీసుకు వెళుతున్న క్రమంలో గ్రామానికి చెందిన మహిళలు అడ్డుకున్నారు. వెంకటయ్యను విడుదల చేయాలని యాదగిరిగుట్ట పట్టణంలో కేంద్రంలో నిరసనబీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య అక్రమంగా అరెస్టును నిరసిస్తూ,బీఆర్ఎస్ యాదగిరిగుట్ట పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ చౌరస్తా వద్ద రోడ్డుపై బైఠాయించి స్థానిక ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. వెంకటయ్యను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హామీ వచ్చే వరకు దీక్ష కొనసాగిస్తా వలిగొండ పోలీస్ స్టేషన్ నుంచి విడుదలైన అనంతరం వెంకటయ్య మీడియాతో మాట్లాడుతూ. గత ప్రభుత్వంలో మంజూరైన మెడికల్ కళాశాలను ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్వలాభం కోసం వేరే ప్రాంతానికి తరలిస్తున్నారని మెడికల్ కాలేజ్ పై స్పష్టమైన హామీ వచ్చే వరకు దీక్ష కొనసాగిస్తానని తెలిపారు.

# కార్యకర్తలను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 15 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం పలు గ్రామాల్లో పాల్గొన్న మాజీ మంత్రి పెబ్బేరు మండలం, గుమ్మడం గ్రామానికి చెందిన ఎన్నారై టిఆర్ఎస్ పార్టీ విభాగానికి చెందిన భువనేశ్వర్ రెడ్డి తల్లి కీ"శే" శోభమ్మ దశ దినకర్మ కార్యక్రమానికి హాజరై చిత్ర పటానికి నివాళులు అర్పించిన పాల్గొన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.పెబ్బేరు మండలం, యపర్ల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ఆరోగ్యం బాగాలేదని తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్తితి తెలుసుకొని పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి. ఆయన వెంట మండల అధ్యక్షులు వనం రాములు టిఆర్ఎస్ నాయకులు సత్య రెడ్డి పెద్దింటి వెంకటేష్ సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్ , మాజీ ఎంపిటిసి శివశంకర్ గౌడ్ మజీద్ యాపర్ల ఆనంద్ హరి ప్రసాద్ రెడ్డి గట్టయ్య మద్దిలేటి నవీన్ నర్సింహ మూర్తి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఆటకెక్కిన బీసీ రిజర్వేషన్లు...

**- అసెంబ్లీలో ఆమోదం చేతులు దులుపుకున్న ప్రభుత్వం**
**- స్థానిక ఎన్నికలకు సమరం**
**- రిజర్వేషన్లు తేల్చి ఎన్నికలు నిర్వహించాలి**
**- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ డిమాండ్**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 15 (నిజం చెపుతాం)రాష్ట్రంలో బీసీలకు విద్య. ఉద్యోగ ఉపాధి. రాజకీయ రంగాలలో 42% రిజర్వేషన్ అమలు చేసి తీరుతామని గత అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీ డిక్లరేషన్ పేరుతో ఈ ప్రభుత్వం రాష్ట్రంలోని అత్యధిక జనాభా కలిగిన బీసీలను మరోసారి మోసం చేయడానికి కుట్ర చేస్తుందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆగ మేఘాల మీద బీసీ రిజర్వేషన్లను ప్రవేశపెట్టినట్లు హంగామా సృష్టించి ఢిల్లీలో సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పెద్దలు ఈ రాష్ట్ర బీసీ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీల రిజర్వేషన్ల పైన ఈ ప్రభుత్వం స్వష్ఠత ఇచ్చి రిజర్వేషన్ల అంశం తీర్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశానికి ఆదర్శంగా బీసీల రిజర్వేషన్ బిల్లు ఆమోదించినట్లు ఢిల్లీలో గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం బీసీ బిల్లు ఎక్కడుందని ఈ విషయంపై స్పష్టంగా ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించి చేతులు దులుపుకున్నదని రాజ్యాంగపరమైన రిజర్వేషన్ కల్పించాలని అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపైన చిత్తశుద్ధి బయటపడుతుందని అన్నారు. పార్టీలపరంగా బీసీలకు రాజకీయాలలో 42% రిజర్వేషన్ అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ తరపున 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మిగతా పార్టీలు కూడా ఇవ్వాలని ఈ ప్రభుత్వం కొర్రీలు పెట్టడం డిమాండ్ చేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వం తక్షణమే రాజ్యాంగపరమైన రిజర్వేషన్లను అమలు చేయాలని ఆయన సందర్భంగా సూచించారు. ఇప్పటివరకు చేసిన బిసి రిజర్వేషన్ బిల్లు పైన చర్చనీయాంశంగా మారిందని జూలై నెలలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఆర్భాటం చేస్తున్న ఈ ప్రభుత్వం రిజర్వేషన్లను వెంటనే తేల్చాలని ఆయన కోరారు. బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఈ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లును అశాస్త్రీయం పద్ధతిలో కులగణ సర్వేను నిర్వహించిందని అన్నారు. కులగన సర్వేలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీసీ జనాభాను స్పష్టంగా ప్రకటించలేదని అందుకే మళ్ళీ మొక్కుబడిగా కులకన సర్వేను నిర్వహించిందని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కాకపోవడం వల్ల పాత రిజర్వేషన్ల పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయని స్థానిక సంస్థల ఎన్నికలు బీసీలకు ఈసారి పాత పద్ధతుల్లోనే రిజర్వేషన్ అమలు చేసే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 56.33 శాతం బీసీలు ఉన్నారని 17.43 శాతం శాతం ఎస్టీ జనాభా ఉన్నట్లు ప్రభుత్వం జరిపిన కులగన సర్వేలో బయటపడిందని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లను 50%కు కంటే మించరాదని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పు మేరకు ఇవి అమలు కానున్నట్టు తెలుస్తుందని అన్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక కమిషన్ ఈ అంశంపై లోతైన అధ్యయనం చేసిందని ప్రభుత్వానికి నివేదిక కూడా పంపిందని ఆయన అన్నారు. ప్రత్యేక కమిషన్ పంపిన నివేదికలో రాష్ట్రంలో 12 వేల 848 గ్రామపంచాయతీలు 570 ఎంపీటీసీల స్థానాల వారిగా రిజర్వేషన్లు అమలుకు సంబంధించి ప్రత్యేక కమిషన్ మన సిఫారసులు చేసిందని ఆయన పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రిజర్వేషన్లు ఇప్పటికీ అమలు కాకపోవడం వల్ల 2019 నాటి రిజర్వేషన్లే అమలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని ఆయన ఈ సందర్భంగా అన్నారు. బీసీల పట్ల ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని కేవలం రాజకీయ లబ్ధి కోసం బీసీలను పావులాగా వాడుకుంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకాలం బీసీలు అత్యధిక జనాభా ఉన్నప్పటికీ రాజకీయ రంగాల్లో విద్యా ఉద్యోగ రంగాలలో వెనుకబడి పోయారని మళ్ళీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో మరో మోసానికి గురి అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని ఆయన తీవ్ర స్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వెంటనే రిజర్వేషన్లను 42% పెంచుతూ ఎన్నికల నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు

# ప్రజా సంక్షేమానికే తొలి ప్రాధాన్యత...

**- మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం, జూన్ 15,నిజం న్యూస్, కృష్ణా జిల్లాబ్యూరో.రాష్ట్రప్రభుత్వం ప్రజాసంక్షేమానికి మాత్రమే తొలి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేయటానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి లా మాటలు మార్చడం కూటమి ప్రభుత్వం కు అలవాటు లేదని అన్నారు. వైసిపి రాక్షస పాలనను ప్రజలు ఇకపై భరించలేని అన్నారు.ఆ రాక్షసుల్ని రాష్ట్రం నుండి తరిమి కొట్టిన తరువాతనే రాష్ట్రంలో ప్రశాంతత వుంటుందని అన్నారు.ఎన్ని కష్టాలు వున్నా,ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సరే ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని చూస్తున్నామని చెప్పారు.అందులో భాగంగానే తల్లికి వందనం నిదర్శనమని తెలిపారు.ఎంతమంది పిల్లలు ఉంటే ప్రతివొక్కరికి కూడా తల్లికి వందనం అందిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు.చెప్పినట్టుగానే 67 లక్షల మంది విద్యార్థులకు డబ్బులు జమ అయ్యాయని తెలిపారు.ప్రతి తల్లి కళ్ళల్లో సంతోషాన్ని చూశామని సంతృప్తి వ్యక్తం చేశారు.15 వెలరుపాయలు చొప్పున అందరికీ ఇచ్చామని,దీనిపై కూడా వైసిపి నాయకులు విషం చిమ్ముతున్న ద్వజమెత్తారు.గతంలో పింఛన్లు 200 రూపాయలున్నప్పుడు దానిని రెండువేల రూపాయలు పెంచిన ఘనత కూటమికి దక్కుతుందని అన్నారు.అలాగే మూడువేల ఫించన్ ఇస్తామని చెప్పి దానిని దశలు వారీగా పెంచిన ఘనులు జగన్మోహన్ రెడ్డి దని ఎద్దేవా చేశారు.కానీ మేము అధికారంలోకి రాగానే నాలుగు వెలు పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చామని అన్నట్లుగానే దానిని అమలు చేస్తున్నామని గుర్తు చేశారు.వారిది రాక్షస పాలన ఐతే మాది రామరాజ్యం అని అన్నారు.మహిళలపై సైతం చెప్పులు,రాళ్ళు విసిరి పెదిరించిన వైనం రాష్ట్ర ప్రజలు చూశారని,ఇక వారికి ప్రజలే బుద్ధి చెపుతారని అన్నారు.ఈ సమావేశంలో ఆర్టీసి రాష్ట్ర చైర్మన్ కొనకళ్ళ నారాయణ, టిడిపి నాయకులు మహమ్మద్ ఇలియాస్ పాషా,పల్లపాటి సుబ్రహ్మణ్యం,గోకుల శివ,తదితరులు పాల్గొన్నారు.

# మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు




ఆదోని జూన్ 15 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్ ) మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రెవెన్యూ భవన్ నందు న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం ఎల్‌హసోయి సుభాష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూహాపేద మహిళలు మరియు వయోవృద్ధులు ఎవరైనా సమస్యలతో బాధపడుతుంటే అటువంటి వారికి మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా న్యాయం అందించబడు తుందన్నారు నేడు సమాజంలో ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం అయ్యాయని అన్నారు ప్రతి ఒక్కరు సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారుహావృద్ధులను వృద్ధాశ్రమాలకు పంపకుండాహా ప్రతి ఒక్కరూ జన్మనిచ్చిన తల్లిదండ్రులను సంతోషంగా చూసుకున్నపుడే మన పిల్లలు మనల్ని అలాగే చూసుకుంటారని అన్నారుహా నేడు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయనిహా బ్యాంకుల్లో డబ్బులు దోపిడీ చేస్తున్నారని అన్నారుహా అపరిచితులకు ఓటిపి నెంబర్లు చెప్పవద్దని అన్నారు మహిళలను వృద్ధులను ఎవరైనా వేధిస్తే టోల్ ఫ్రీహనెంబర్ కు ఫోన్ చేయవచ్చని అన్నారు కొంతమంది పిల్లలు తల్లిదండ్రులను తమ ఆస్తులు రాసిస్తే చూసుకుంటామని చెప్పి కొందరు చివరికి తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపించిన వారు కూడా ఉన్నారని దయ చేసి ఆస్తులు రాసిచ్చేముందు తల్లిదండ్రులు ఆలోచించుకోవాలని అన్నారు తల్లిదండ్రులను చూసుకునే వారు ఆస్తులను అడగరని అన్నారు తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత తమహా పిల్లలపై ఉందని అన్నారు సమాజంలో జరిగే అనేక హింసాత్మకమైన ఘటనలపై మండల న్యాయ సేవా అధికార సంస్థకు ఎవరైనా సరే సమాచారం ఇవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు లోకేష్, అంజినప్ప, బాలకృష్ణ బజనమండలి నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వరప్రసాద్ ని పరామర్శించిన బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల (నిజం చెపుతాం )కర్లపాలెం మండలం దమ్మనవారిపాలెం గ్రామంనికి చెందిన మాజీ ఎంపి పీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాత లీల వరప్రసాద్ గారికి గెండె ఆపరేషన్ చేయగా విరిని పరామర్శించిన బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ గారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మెన్ కావూరి శ్రీనివాసరెడ్డి,గ్రామపార్టీ ప్రెసిడెంట్ యోమినేని శంకర్రావు,ఉదయగిరి రాంబాబు,మహేష్,పమిడిబోయిన శ్రీనివాసరావు,తాత దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి చేపల వేట పున :ప్రారంభం

**- మత్స్యకారుల్లో నిరాశ అసంతృప్తి**



పిఠాపురం కాంసెన్సీ యు కొత్తపల్లి మండలం( నిజం రిపోర్టర్ )జూన్ 15ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 15 నుంచి జూన్ 15 వరకు వేట నిషేధ కాలం నేటితో ముగియనుంది. తిరిగి ప్రారంభం కానుంది కానీ మత్స్యకారులు నిరాశ, అసంతృప్తి కనిపిస్తుంది గత కొన్ని రోజులుగా వాతావరణం లో వచ్చిన మార్పులు కారణంగా పెద్ద ఎత్తున వర్షాలు కురవడం వల్ల నదుల ద్వారా సముద్రంలోకి ప్రవేశించి సముద్రంలో కొన్ని మార్పులు జరగడం వల్ల సముద్రంలో చేపలు తీరాన్ని దాటి మత్స్యకారులు వెళ్లలేనంత లోతులోకి వెళ్లిపోవడం జరిగింది మత్స్యకారులు ఆందోళనలో ఉన్నారు వేట నిషేధం నిమిత్తం ప్రభుత్వం మత్స్యకార భరోసా ఇవ్వడం జరిగింది కొందరైతే రేపు వెళ్ళవలసిన వేట నిమిత్తం గంగమ్మ తల్లికి అనేక పూజలు ప్రార్థనలు చేసి వేటను తిరిగి ప్రారంభించాలనుకుంటున్నారు

# గుడ్డుతో పలు ఆరోగ్య ప్రయోజనాలు




కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) జూన్ 15 :-
రోజు గుడ్డు తీసుకోవడం వలన ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు తదితర పోషకాలు లభించి రోగ నిరోధక శక్తిని పెంచుతాయని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ కాకినాడ ప్రొఫెషనల్ ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు గుడ్లు పంపిణీ జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్డులో సంతృప్తి కొవ్వు, ఐరన్, విటమిన్లు, ఖనిజాలు ఉంటాయని అన్నారు. జీవక్రియను పెంచి రోగ నిరోధక శక్తిని పెంచుతాయని అన్నారు. గుండె జబ్బులు తగ్గడమే గాక ఎముకలు, కంటి ఆరోగ్యానికి మేలు చేస్తాయని అన్నారు. గుడ్డులో ఎక్కువగా ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయని అన్నారు. అయితే ఉడికించిన గుడ్లను తీసుకోవడం మేలని డాక్టర్ అడ్డాల తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటేశ్వరరావు, అడబాల రత్న ప్రసాద్, శిరీష, జీ. కృష్ణమోహన్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# జోతిష్యంలో మల్లికార్జున స్వామి కి సువర్ణ కంకణ సన్మానం



ఆదోని జూన్ 15 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) 15-6-2025విశ్వ జ్యోతి జ్యోతిష్య విజ్ఞాన సంస్థ .హైదరబాద్ ఆధ్వర్యంలో జరిగినవైదిక జ్యోతిష్య సమ్మే ళనంలో ఆదివారం రోజున హైదరాబాద్ లో ఉదయం 9-00 ల నుండి 5-00గ ల వరకు హెూటల్ కినారా గ్రాండ్ హబ్సి గూడలో జరిగిన విశ్వ జ్యోతి జ్యోతిష్య, వై దిక జ్యతిస్యసమ్మేళనంలో పాల్గొన్నందుకు కర్నూలు జిల్లా ఆస్పరి మండలం,చిరుమానుదొడ్డి గ్రామ వాస్తులైన ఎం మల్లిఖార్జున స్వామికిజ్యోతిష్య ,వాస్తు,ముహూర్త భాగములో అనుభవం ఉన్నందున వీరికి దైవజ్ఞ రత్నబహు గ్రంథ రచయిత శ్రీ పుచ్చా శ్రీ నివాసు రావు ,జ్యోతిష్య విశారద గ్రంథ రచయిత శ్రీ పాల పర్తి శ్రీ కాంత శర్మ , శతాధి క గ్రంథ సంకలన కర్త శ్రీ ఇంద్ర కంటి వేంకట గోపాల కృష్ణ శర్మ గారు,శ్రీ కంచి కామకోటి సర్వజ్ఞ పీఠ అస్థాన సిద్ధాంతి శ్రీ లక్కా వఝుల విజయ సుబ్రమణ్య సిద్ధాంతి గారు వీరి చేతుల మీదుగా సువర్ణ కంకణము ప్రదానం సన్మానము చేయడం జరిగినది.

# ఉప్పెనలాగా గళమెత్తిన బాపట్ల జిల్లా టిఎన్ఎస్ఎఫ్ మరియు బాపట్ల జిల్లా తెలుగు మహిళలు

బాపట్ల( నిజం చెపుతాం )జగన్ రెడ్డి నేరస్థులకు కొమ్ము కాస్తున్నారని. మహిళలను కించపరచిన కొమ్మినేని నీ ప్రోత్సహిస్తుంది జగన్ మోహన్ రెడ్డి మరియు భారతి రెడ్డి అని ఇలా ఈ విధం గా మహిళలను కించపరుస్తూ తప్పుడు కథనాలు ప్రచురిస్తున్న సాక్షి మీడియా ను రద్దు చేయాలి.జగన్క రెడ్డి పైశాచిక ఆనందం కోసం రౌడీ మూకలను సైకోలను తయారు చేసే పార్టీ గా వై.కా.ప ఉందన్నారు.రాజధాని పనులు రీ స్టార్ట్ అయి అభివృద్ధి జరుగుతుంటే జగన్ మోహన్ రెడ్డి ఓర్చుకోలేనిస్తితిలో ఉన్నారన్నారు.